# నివాస్ న్యూస్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 361 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, మంగళవారం.06.05.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## కొంచెం ఓపిక పట్టండి మారణహోమం ముందుంది రాజ్ నాథ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు



ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 5

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ భారతావని భావిస్తున్న తరుణంలో రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.' కొంచెం ఓపిక పట్టండి భారత్ లోని ప్రజలు కోరుకున్నదే జరుగుతుంది. దేశంపై కన్నెత్తి చూసిన వాళ్లకు గట్టి గుణపాఠం చెబుతాం. అసలైన దాడులు జరిగేందుకు కొంచెం ఓపికతో ప్రజలు ఉండాలి' అని రాజ్ నాథ్ సింగ్ అన్నారు దిల్లీలో నిర్వహించిన సంస్కృతి జాగరన్ మహోత్సవ్ సమావేశంలో రాజ్ నాథ్ సింగ్ పాల్గొని ప్రసంగించారు. ఈ క్రమంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంకోసం సైనికులు ప్రాణాలు అర్పించారు. మన దేశాన్ని రక్షించుకుంటూ వచ్చారు. పెద్దలు, మత పెద్దలు, గురువులు మన ఆధ్యాత్మికతను కాపాడారు. సైనికులు రణభూమిపై పోరాడారు. ఆధ్యాత్మిక గురువులు జీవనభూమిపై పోరాడారు. రక్షణమంత్రిగా అటు సైనికులను, ఇటు ప్రజలను కాపాడాల్సిన బాధ్యత నాపై ఉంది. నా దేశంపై దాడికి పాల్పడిన వారికి బుద్ధి చెప్పాల్సిన బాధ్యత కూడా నాదే.

## మిస్ వరల్డ్ పోటీలతో హైదరాబాద్ కు బ్రాండ్ ఇమేజ్ సీఎం రేవంత్ రెడ్డి!

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 05

మిస్ వరల్డ్ 20 25 పోటీలను విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అధికారులను కోరారు. హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్న ఈ పోటీలు నెల రోజులు సాగనున్న యన్నారు ప్రభుత్వం స్పాన్సర్ చేస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక పోటీల వల్ల హైదరాబాద్ కు బ్రాండ్ ఇమేజ్ మరింత పెరుగు తుందనే ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరంలో 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనుండటంతో తెలం గాణ పర్యాటక రంగానికి కొత్త ఊపు వచ్చినట్లయిం ది. మిస్ వరల్డ్ పోటీలను తెలంగాణ టూరిజంను ప్రమోట్ చేసేందుకు వీలుగా సీఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక రూపొందించారు. మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా హైదరాబాద్ నగరంతో పాటు పలు జిల్లాలోని పర్యాటక ప్రదే శాలను ప్రచారం చేసేందుకు ప్రభుత్వ పర్యాటక శాఖ ప్రత్యేక కార్యాచరణను రూపొందించింది.

పర్యాటక కేంద్రాలను సందర్శించనున్న అందాలభామలు

రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శిం చనున్నారు. దీంతో ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ పర్యాటక ప్రదేశాలకు విశేష ప్రచారం దక్కనుంది.



ప్రపంచ అందాల భామల రాకతో దేశీయ పర్యాటకుల తో పాటు విదేశీ పర్యాట కులను తెలంగాణ పర్యా టక ప్రాంతాలకు పెద్ద ఎత్తు న ప్రచారం లభించనుంది. దీనివల్ల తెలంగాణ పర్యాటక వృద్ధితో కల్పనకు ఊతం ఇచ్చినట్లవుతుందని పర్యాటక శాఖ అధికారులు చెబుతున్నారు.

## తెలంగాణలో నాణ్యమైన విత్తనాల పంపిణీకి ముహూర్తం ఫిక్స్!



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 5

తెలంగాణలో నాణ్యమైన విత్తనాల పంపిణీకి ముహూర్తం ఫిక్స్! తెలంగాణలో జూన్ 2వ తేదీ నుంచి 'నాణ్యమైన విత్తనాల పంపిణీ' కార్యక్రమం రేవంత్?రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానుంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12వేల గ్రామాలలో మూడు నుంచి ఐదుగురు ఆసక్తి కలిగిన రైతులకు జయశంకర్ వ్యవసాయ వర్సిటీ విత్తన పంపిణీ చేయనుంది. ఈ పథకంలో సుమారుగా 2500 నుంచి 3వేల క్వింటాళ్ళ వరి, కంది, పెసర, మినుము, జొన్న పంటల విత్తనాలను దాదాపు 40 వేల మంది రైతులకు పంపిణీ జరగనుంది.

## పోలీస్ రియల్ హీరోస్ జీ అవార్డ్స్ 2025 కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ సీఎం





హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 5

తెలంగాణపోలీస్ రియల్‌హీరోస్ జీ అవార్డ్స్-2025 కార్యక్రమంలో పాల్గొని అవార్డులు ప్రదానంచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.






## బీహెచ్‌ఈఎల్ ఫ్లైఓవర్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ

రంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ మే 5

మచంద్రాపురం,మే5 సంగారెడ్డి జిల్లా జాతీయ రహదారి 65పైన బీహెచ్‌ఈఎల్ చౌరస్తాలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్‌ని సోమవారం కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్‌గడ్కరీ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. ఫ్లైఓవర్ ప్రారంభించిన అనంతరం ఫ్లైఓవర్ పైనుంచి చంద్రానగర్‌వరకు వెళ్లి యూటర్న్ తీసుకొని రోడ్డు మార్గంలో ఇక్రిశాట్‌కి వెళ్లి అక్కడి నుంచి హెలికాప్టర్‌లో హైదరాబాద్‌కి వెళ్లారు. ప్రారంభోత్సవం సందర్భంగా కేంద్ర మంత్రిని కలిసేందుకు వచ్చిన స్థానిక బీజేపీ నాయకులకు అనుమతి ఇవ్వకపోవడంతో వారు కొంత నిరుత్సాహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ, అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డీవో రవీందర్‌రెడ్డి, కార్పొరేటర్లు పుష్పానగేశ్,



నాగేందర్‌యాదవ్, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి, డివిజన్ అధ్యక్షుడు నర్సింగ్‌గౌడ్, నాయకులు పాండురంగారెడ్డి, దేవేందర్‌యాదవ్, బుచ్చిరెడ్డి, మల్లారెడ్డి, ఇంద్రారెడ్డి, ఐల్లేశ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ధూప దీప నైవేద్య పథకానికి దరఖాస్తుల ఆహ్వానం




వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ మే 5

వరంగల్ తెలంగాణ గ్రామీణ దేవాలయాలకు అందించబడుతున్న ధూప దీప నైవేద్య పథకానికి దరఖాస్తులు కోరుతున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ పథకం కింద అర్హత కలిగిన ఆలయాలకు నెలకు రూ.4 వేలు నైవేద్యం కోసం, రూ.6 వేలు అర్చకునికి గౌరవ భృతి ఇవ్వనున్నట్లు మంత్రి కొండా సురేఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. endowments.ts.nic.in వెబ్‌సైట్ ద్వారా అప్లై చేసుకోవాలన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఈ నెల 24వ తరీకు లోపు జిల్లా సహాయ కమిషనర్, దేవాదాయ శాఖ కార్యాలయానికి సమర్పించాలన్నారు.

## వికారాబాద్ కలెక్టర్లకు మంత్రి పొంగులేటి కీలక ఆదేశాలు



వికారాబాద్ జిల్లా నివాస్ న్యూస్ మే 5

భూభారతి చట్టాన్ని దశలవారీగా అమలు చేయనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. దీనికి సంబంధించి ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. మే 5 నుంచి 20వ తేదీ వరకు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోని మండలంలో ఈ రెవెన్యూ సభలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రతి జిల్లా కలెక్టర్ ఈ రెవెన్యూ సభలకు హాజరై, ప్రజల సందేహాలను అర్థమయ్యే విధంగా వివరించాలని ఆదేశించారు.

## రాజీవ్ యువ వికాసానికి సిబిల్ స్కోరు తప్పనిసరి!



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 5

తెలంగాణ : 'రాజీవ్ యువ వికాసం' పథకానికి సిబిల్ స్కోరు తప్పనిసరి కానుంది. గతంలో ఏవైనా లోన్లు తీసుకొని కట్టనివారు అప్లికేషన్లు తిరస్కరణకు గురయ్యే అవకాశముంది. దరఖాస్తుదారుల లోన్ హిస్టరీ, సిబిల్ స్కోర్ వివరాలను బ్యాంకుల నుంచి సేకరించేందుకు సర్కారు చర్యలు చేపట్టింది. వాటి ఆధారంగా 40 శాతం అప్లికేషన్లు రిజక్ట్ అయ్యే అవకాశముంది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ స్కీం కోసం 16.25 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.

## డాక్టర్.అంబేద్కర్ ఒక మహనీయుడు ఎమ్మెల్యే. వాకిటి శ్రీహరి.



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా.మక్తల్: జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్ కుమార్ రెడ్డి నారాయణపేట జిల్లా అబ్జర్వర్లు వేణు గౌడ్ సంధ్యారెడ్డి ఎఐసిసి కోఆర్డినేటర్ నుమాన్ , టీపీసీసీ జనరల్ సెక్రటరీ ధారా సింగ్ నాయక్ మరియు గ్రంథాలయ చైర్మన్ విజయ్ కుమార్ కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణ రెడ్డి . ఈ కార్యక్రమంలో వారు మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## లావుడియా కుమారి రాజు నాయక్ నూతన గృహప్రవేశానికి హాజరైన బంధుమిత్రులు





**హనుమకొండ జిల్లా మే 5 ,నివాస్ న్యూస్ ప్రతినిధి:-**

హనుమకొండ జిల్లా గోపాలపురం శివ సాయి కాలనీ లో లావుడియా కుమారి రాజు నాయక్ నూతన గృహప్రవేశానికి హాజరై సత్యనారాయణ వ్రతం శివ కళ్యాణం లో పాల్గొన్న లావుడియా తారా బాయి శారద రామ్ నాయక్ సరోజన వనిత గోవర్ధన్ విజయ హేమ నాయక్ పల్లవి రాజు నాయక్ సరిత గణపతి సునీత సునీల్ కల్పన గోపాల్ కవిత జైపాల్ కుమారి రాజు నాయక్ సంధ్య సందీప్ సుజాత ఉదయ్ సింగ్ మమత సంతోష్ సరిత జల్ సింగ్ అజ్మీర ఆనంద దేవి రవి నాయక్ హట్కర్ రజిత రాజన్న అజ్మీర వసంత చీమన్ నాయక్ మాలోతు సునీత హనుమంతు తిరుపతి ఫుల్ బంద్ గంగు నాయక్ రతన్ సింగ్ బాబు నాయక్ కళ్యాణ్ మొదలైన వారు పాల్గొని శుభాకాంక్షలు తెలపడం జరిగింది


## పెద్దమ్మతల్లి దేవాలయ చైర్మన్ కు, ధర్మకర్త కు మరియు జిల్లా ఆర్టిఏ మెంబర్ కు మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం.



**నివాస్ న్యూస్ ప్రతినిధి పాల్వంచ:**

మున్నూరు కాపు కులస్తులైన బాలినేని నాగేశ్వరరావు పెద్దమ్మ తల్లి దేవాలయ కమిటీ చైర్మన్ గా మరియు దుగ్గిరాల సుధాకర్ ధర్మకర్తగా, బాదర్ల జోషి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్టిఏ మెంబర్ గా నియమితులైన సందర్భంగా వారికి తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంఘ కార్యాలయంలో ఘన సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కీలక పదవులు అయినటువంటి పెద్దమ్మ తల్లి దేవాలయ చైర్మన్, మరియు జిల్లా ఆర్టిఏ మెంబర్ పదవులు మున్నూరు కాపు కులస్తులకు దక్కడం అభినందనీయమని, భవిష్యత్తులో వివిధ రాజకీయ పార్టీలలో ఉన్నటువంటి మున్నూరు కాపులు చురుగ్గా ఆయా పార్టీలో పనిచేస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఎక్కువ పదవులు పొందాలని అన్నారు. అలాగే పెద్దమ్మ తల్లి దేవాలయ చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్త దుగ్గిరాల సుధాకర్, జిల్లా ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి వీరందరూ వారి పదవీకాలంలో ప్రజలకు నిస్వార్ధంగా సేవలు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని కోరారు. ఆ తర్వాత పదవులు పొందిన వారు మాట్లాడుతూ తమకు పదవులు వచ్చిన సందర్భంగా తమ కుల సంఘం గుర్తించి సన్మానం చేయడం పట్ల ధన్యవాదాలు తెలియజేస్తున్నామని, భవిష్యత్తులో మున్నూరు కాపులకు ఎటువంటి పదవులు వచ్చిన ఇలాగే అభినందిస్తూ వారిని మరింత ఉత్సాహపరిచే విధంగా పలు కార్యక్రమాలు చేయాలని,తమ పదవీకాలంలో ప్రజలకు మంచి సేవలు అందిస్తూ అందరికీ నిత్యం అందుబాటులో ఉంటామని, తమకు పదవులు ఇచ్చినటువంటి రాజకీయ పార్టీలకు మరియు నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్నూరు కాపు పటేల్స్ సంక్షేమ సంఘం నాయకులు కాంపెల్లి కనకేష్ పటేల్, చింతా నాగరాజు, ఆకుల ఆనంద్, వీసంశెట్టి విశ్వేశ్వరరావు, పూసల విశ్వనాథం, గోవాడ రవి, పత్తిపాటి శ్రీనివాసరావు, సమ్మెట అప్పారావు, పూసల కొండలరావు, కొత్తచెరువు హర్షవర్ధన్, మేడిశెట్టి సాంబశివరావు, తోట లోహిత్ సాయి, అడపా శ్రీనివాసరావు, ఆది రాజేష్, తోట అనిల్, దుగ్గిరాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో భూ ప్రకంపనలు పరుగులు తీసిన ప్రజలు



**కరీంనగర్, నివాస్ న్యూస్ మే 5**

ఉమ్మడి కరీంనగర్ జిల్లావ్యాప్తంగా భూప్రకంపనలు సంభవించాయి. జగిత్యాల, వేములవాడ, కరీంనగర్ ప్రాంతాల్లో ఒక్కసారిగా భూమి కంపించింది. ధర్మపురి, సిరిసిల్ల, సుల్తానాబాద్?లోనూ ప్రకంపనలు వచ్చాయి. రిక్టర్ స్కేలుపై 3.5గా భూకంప తీవ్రత నమోదైంది. దాదాపు ఐదు సెకన్లపాటు భూమి కంపించడంతో ప్రజలు తీవ్రభయాందోళనకు గురయ్యారు. ఇళ్లలోని సామగ్రి సైతం కదిలిపోవడంతో ఏ జరుగుతుందో అర్థంకాక భయంతో బయటకు పరుగులు తీశారు. ఉమ్మడి జిల్లాలో నాలుగు నెలల వ్యవధిలో ఇలా భూమి కంపించడం రెండోసారి కావడంతో స్థానికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మరి ముఖ్యంగా చొప్పదండి, గంగాధర, రామడుగు మండలాల్లో కొన్ని సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చాయి. అలాగే నిర్మల్ జిల్లాలోనూ పలు చోట్ల భూప్రకంపనలు చోటుచేసుకున్నట్లు సమాచారం.


## నిరుపేద కుటుంబానికి నిత్యవసర వస్తువులు పంపిణీ



**గాజువాక, నివాస్ న్యూస్ మే 5**

మహా విశాఖ నగరపాలక సంస్థ (జీవీఎంసీ) 87వ వార్డు పరిధిలో కణితి రజకు వీధిలో నివసిస్తున్న వైస్సార్సీపీ కార్యకర్త సుధమల శివ అనే కార్యకర్త ఇటీవలే కాలంలో మరణించాడు.నిరుపేద కుటుంబానికి వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ఇల్లపు రాము ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి ఆర్థిక సహాయంతో నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు, అలాగే కొంత ఆర్థిక సహాయంతో పాటు కొంతమంది నిరుపేదల మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాజువాక ప్రథమ శాసనసభ్యులు చింతలపూడి వెంకటరామయ్య పాల్గొని వారి చేతుల మీదగా ఆ కుటుంబానికి నిత్యవసర వస్తువులు, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే చింతలపూడి వెంకటరామయ్య మాట్లాడుతూ ఇలాంటి మంచి కార్యక్రమం నిర్వహించిన రాముకి అభినందనలు తెలుపుతూ అలాగే వైఎస్ఆర్సిపి కార్యకర్తలకు, అభిమానులకు ఎటువంటి సమస్య వచ్చినా నా వంతు సహాయం చేస్తానని సభ వేదికగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, కర్రి నాగేశ్వరావు,గాలి ఆనంద్, కే పారేపల్లి, గుంట్ల శ్రీను, ఎం నర్సింగరావు, సిహెచ్ అంజయ్య, కారణం లక్ష్మి, కనక, గాలి నూకరాజు, గాలి రమణమ్మ, బి. రామలక్ష్మి,మిందిరాజు, జేరిపోతుల ఆదినారాయణ, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇద్దరు పిల్లల్ని చంపి ఆత్మహత్య చేసుకున్న తండ్రి




**సంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ మే 5**

భార్య వదిలేసి వెళ్లిందని, ఇద్దరు పిల్లలను చంపి ఆత్మహత్య చేసుకున్న తండ్రి సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్లాపూర్ గ్రామానికి చెందిన సుభాష్ (42)అనే వ్యక్తికి తనభార్యకుకొంతకాలంగా విబేధాలుఉండడంతో వదిలేసి వెళ్ళిపోయిందిదీంతోమనస్తాపానికి గురైన సుభాష్ తన ఇద్దరు పిల్లలు మారిన్ (13), ఆరాధ్య (10)లనుఉరివేసిచంపి,తరువాత తానుఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు

## టీచర్లు ఫోన్ వాడొద్దు విద్యాశాఖ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 5**

తెలంగాణ వచ్చే విద్యా సంవత్సరం నుంచి ప్రభుత్వ టీచర్లు క్లాసు రూముల్లో ఫోన్లు వాడొద్దని విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది. క్లాసుల్లో ఫోన్ వాడితే కఠిన చర్యలు తీసుకోవాలని డీఈవోలు, ఆర్జేడీలు, డైట్ ప్రిన్సిపాళ్లతో నిర్వహించిన సమావేశంలో స్పష్టం చేసింది. స్కూళ్లను ఆకస్మికంగా తనిఖీలు చేసి దీన్ని పక్కాగా అమలు చేయాలని సూచించింది. అటు సర్కారు బడుల్లో అడ్మిషన్ల పెంపునకు బడిబాటను ఉపయోగించుకోవాలని వెల్లడించింది.

## మక్తల్ లో ఘనంగా.భగత్ సింగ్ విగ్రహ ఆవిష్కరణ.





నివాస్ న్యూస్. ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్: నియోజకవర్గం స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న భగత్ సింగ్ మేనల్లుడు ప్రో. జగ్ మోహన్ సింగ్ స్థానిక శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి ముఖ్య అతిథి ఇల్లందు మాజీ ఎంఎల్ఏ గుమ్మడి నర్సయ్య , కాంగ్రెస్ నాయకులు బాలకృష్ణ రెడ్డి మరియు ముఖ్య నాయకులు. ఈ సందర్భంగా మక్తల్ ఎమ్మెల్యే డా. వాకిటి శ్రీహరి భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలతో నివాళి అర్పించారు.

## దళిత యువకుడి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**-మతిస్థిమితం లేని యువకుడిపై దాడి అమానుషం!**

**-నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి!**

**ఎం ఆర్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దళిత రత్న కేదాసి మోహన్**

**వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి**



మతిస్థిమితం లేని దళిత యువకుడిపై దాడి చేసిన దుండగులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఎం ఆర్ పి ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ దళిత రత్న కేదాసి మోహన్ డిమాండ్ చేశారు. ఇటీవల సిద్ధిపేట జిల్లా చేర్యాల మండలం వేచరేని గ్రామంలో బేడ బుడగ జంగం కులానికి చెందిన మతిస్థిమితం లేని యువకుడు అజయ్ కుమార్ ఆంజనేయ స్వామి గుడిలోకి ప్రవేశించాడనే కారణంతో కొందరు వ్యక్తులు సభ్య సమాజం తలదించుకునేలా కాళ్లు చేతులు కట్టివేసి బట్టలూడదీసి నగ్నంగా ఊరేగింపు చేస్తూ దాడి చేయడం అమానుషమని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలోనూ దళితులపై దాడులు నిత్యం జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నిందితులను కఠినంగా శిక్షించాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఎం ఆర్ పి ఎస్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు

## ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలి: డిఆర్ఓ సూచన





**నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా**

మేడ్చెల్ జిల్లా: కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (91) ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ సూచించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ వివిధ శాఖలలో ప్రజా సమస్యలను సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను కీసర మండల రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: జిల్లా కలెక్టర్





నివాస్ న్యూస్ / మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర మండల్ మేడ్చల్ జిల్లా: కీసర మండలం ధర్మారం గ్రామంలో నిర్వహించిన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా సదస్సు నిర్వహణ కోసం చేసిన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. రైతులు అందించిన దరఖాస్తులను, సిబ్బంది పనితీరును పరిశీలన జరిపి, అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. ధరణిలో పెండింగ్ ఉన్నవా, లేవా అని ముందుగా అడిగి తెలుసుకుని, ధరణిలో పెండింగ్ లో ఉంటే ధరణి లో ఉన్న నంబరు ఆ ధరఖాస్తు పై వేసి ఆన్ లైన్ లోనే వాటిని పరిష్కరించాలన్నారు. దరఖాస్తులను సమస్యల వారిగా విడివిడిగా బంచులుగా చేసుకొవాలన్నారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి అప్పటికప్పుడే పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద అమలు చేస్తున్న రెవెన్యూ సదస్సులను కీసర మండల రైతులు,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ హితవు పలికారు. అనంతరం నర్సంపల్లిలో నిర్వహిస్తున్నరెవెన్యూ సదస్సును కూడా పరిశీలించి కలెక్టరు సంబంధిత అధికారులకు అవసరమైన సూచనలు అందించారు. ఈ సదస్సులలో లా ఆఫీసర్ చంద్రావతి,కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డి, ఎంఆర్ఓ అశోక్,రెవెన్యూ సిబ్బంది,రైతులు,ప్రజలు పాల్గొన్నారు.

## రైతులు లాభాల బాటలో నడిచేలా ప్రణాళికలు

చింతకొమ్మదిన్నె వ్యవసాయ రంగంలో రైతులు లాభాల బాటలో నడిచేలా ప్రణాళికలు రూపొందించాలని కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ చెరుకూరి శ్రీధర్ వ్యవసాయ శాస్త్రవేత్తలు, విస్తరణ అధికారులకు సూచించారు. సోమవారం మండల పరిధిలోని ఊటుకూరు వ్యవసాయ పరిశోధనా కేంద్రం ఆవరణలో తిరుపతి ఆచార్య ఎన్.జి.రంగా విశ్వవిద్యాలయం ప్రాంతీయ వ్యవసాయ పరిశో ధనా స్థానం ఆధ్వర్యంలో రెండు రోజుల దక్షిణ మండలి వ్యవసాయ పరిశోధన, విస్తరణ సలహా మండలి సమీక్షా సమావేశం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల తలసరి ఆదాయాన్ని పెంపొందించడంతో పాటు, వారి జీవన ఆర్థిక స్థితిని మెరుగు పరచడం కోసం ప్రతి వ్యవసాయ శాస్త్రవేత్త, అధికారి, రైతు సశ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గత 20 ఏళ్లుగా శాస్త్రీయబద్ధంగా సిద్ధాంత పరంగా సూచించిన సూచనలే రైతులు అనుసరించేవారన్నారు.

# అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ అన్నదాతల అవస్థలపై లేదు సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ధ్వజం



**సిద్దిపేట జిల్లా నివాస్ న్యూస్ మే 5**

హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డికి అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ అన్నదాతల అవస్థల మీద లేదని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అన్నదాతలకు కన్నీళ్లు పెట్టిస్తున్నదని అన్నారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే సకాలంలో కొనుగోళు చేపట్టకపోవడం నిరాశలోకి నెడుతున్నారని మండిపడ్డారు. సిద్దిపేట మార్కెట్ యార్డులో అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని సోమవారం నాడు హరీశ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులను పరామర్శించిన అనంతరం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. సరైన కరెంటు ఇవ్వక నీళ్లు ఇవ్వక పంటలు ఎండ కొట్టిందని.. రైతులను అన్ని రకాలుగా తిప్పలు పెడుతుందని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రభుత్వం రైతులకు రైతుబంధు ఇవ్వలేదు.. నాణ్యమైన కరెంటు ఇవ్వలేదు.. నీళ్లు ఇవ్వలేదు.. పండిన పంటను కూడా కొనడం లేదు అని విమర్శించారు. రుణమాఫీ జరిగిన రైతులు వివరాలతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన ప్రభుత్వం రుణమాఫీ కాని వారి వివరాలతో కూడా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. 25 శాతం మందికి రుణమాఫీ చేసి పూర్తి రుణమాఫీ జరిగిందని ప్రచారం చేసుకోవడం దుర్మార్గమని అన్నారు. మరికొన్ని చోట్ల దొంగల బెడద కూడా రైతన్నకు నిద్ర లేకుండా చేస్తున్నదని హరీశ్‌రావు అన్నారు. ఇంటిని వదిలి, రోజుల తరబడి రైతులు వరి కుప్పలపై టార్పాలిన్ కవర్లు కప్పి అక్కడే కాపలా కాస్తున్న పరిస్థితి ఉందని తెలిపారు. ప్రభుత్వ నిర్లక్ష్యం అన్నదాతలకు కన్నీళ్లు పెట్టిస్తున్నదని అన్నారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండిస్తే సకాలంలో కొనుగోళ్లు చేపట్టకపోవడం నిరాశలోకి నెడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు డిక్లరేషన్ హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. అందాల పోటీల మీద ఉన్న శ్రద్ధ అన్నదాతల అవస్థ మీద రేవంత్ రెడ్డికి లేదని మండిపడ్డారు. జిల్లాలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా మామిడి రైతులు నష్టపోయారని తెలిపారు. పత్తి రైతులకు ప్రభుత్వం మోసం చేసింది అన్నారు. సి సి ఐ అధికారులతో కలిసి పత్తి రైతులను ముంచి 3500 కోట్ల కుంభకోణం చేశారని ఆరోపించారు. బిఆర్ఎస్ పార్టీ ప్రశ్నించిన తర్వాత విజిలెన్స్ ఎంక్వయిరీ వేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గం సహా, రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉన్నా పాలకుల్లో మాత్రం ఎలాంటి చలనం లేదని మండిపడ్డారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రైతులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వానికి పట్టింపు లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. కాంటాలు పెట్టి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించాలని వేడుకుంటున్నా కనికరం లేదని అన్నారు. సాగు నీళ్లు రాక వరి పొలాలు ఎండిపోయి ఉన్న కాస్త నీళ్లతో పంటను కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డా.. రైతులకు కొనుగోలు కేంద్రాల వద్ద కూడా కన్నీటి బాధలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బోనస్ ఇస్తామని ప్రకటించారు తప్ప ఆచరణ లేదని అన్నారు. బోనస్ పెద్ద బోగస్ అయ్యిందని విమర్శించారు. ఈ సీజన్ ఇప్పటి వరకు 25లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఇందులో 10.32 లక్షల టన్నుల సన్నాలు, 14.11 లక్షల టన్నుల దొడ్డు వడ్లు ఉన్నాయని తెలిపారు. దీని విలువ 515.82 కోట్లు కాగా, ఇప్పటి వరకు చెల్లించింది సున్నా అన్నారు. అంటే బోనస్ ను సున్నా చేశారని ఎద్దేవా చేశారు. భారం తగ్గించుకునేందుకు సన్నాలను కొనుగోలు చేయడం లేదని ఆరోపించారు. 30లక్షల టన్నుల సన్న ధాన్యం వస్తుందని అంచనా వేశారని అన్నారు. కొర్రీలు పెడుతూ బోనస్ భారం తగ్గించుకునే ప్రయత్నం చేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. సర్కారు, మిల్లర్లు కలిసి డబుల్ గేమ్ ఆడుతున్నారని పేర్కొన్నారు. రైతులను నిండా ముంచుతున్నారని అన్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తంగా పంట నష్టం జరిగిందని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి గొప్పగా చెప్పారని.. 48 గంటల్లో ధాన్యం కొనుగోలు డబ్బులు వేస్తున్నామని అన్నారని.. ఏ ఊర్లో కూడా పది రోజులు లోపు అమ్మిన పంటకు సంబంధించిన డబ్బులు రావడం లేదని చెప్పారు. ఫిబ్రవరిలో కట్టాల్సిన రైతు భీమా ఇప్పటివరకు కట్టకపోవడం వల్ల ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలో చనిపోయిన రైతులకు రైతు బీమా రాలేదని తెలిపారు. వెంటనే రైతు బీమా డబ్బులు ప్రభుత్వం చెల్లించాలని, చనిపోయిన రైతు కుటుంబాలకు రైతు బీమా డబ్బులను అందించాలని డిమాండ్ చేశారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులతో వెంటనే పంట నష్టం అంచనా వేయాలని సూచించారు. నష్ట పోయిన రైతులకు పంట నష్టం చెల్లించాలని.. తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేయాలని.. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలన్నారు. కొన్న పంట డబ్బులను వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని.. పెండింగ్ లో ఉన్న 500 కోట్లకు పైగా పంట బోనస్ ను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఐక్య తల్లిదండ్రుల సంఘం కార్యవర్గ సభ్యులకే అగ్రస్థాయి సేవకులుగా గుర్తింపు....

## పర్యావరణ పరిరక్షణ,వన్యప్రాణి సంరక్షణ విభాగం జిల్లా చైర్మన్ బాలు నాయక్ కు యంగ్ ఇండియా సేవ పురస్కార్ అభినందించిన ఐక్య తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మారుతి రత్నాకర్

**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

ఐక్య తల్లిదండ్రుల సంఘం ఉద్యోగ, ఉపాధ్యాయుల సేవా సముదాయాల కూటమి (ఎటిఈసి) పర్యావరణ పరిరక్షణ,వన్యప్రాణి సంరక్షణ విభాగం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైర్మన్ మాలోతు బాలు.ఆయన నిర్వహించిన సేవా కార్యక్రమాల ఆధారంగా యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ క్లబ్ హైదరాబాదులో నెహ్రూ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో యంగ్ ఇండియన్ సేవా పురస్కార్ అవార్డు – 2025 అవార్డును ప్రధాన చేయడం జరిగింది.ప్రభుత్వ ఉపాధ్యాయులుగా విద్యార్థులకు సేవలందిస్తూనే ఎంతోమందికి రక్తదానం ఇప్పించడంలో,ఉద్యోగ ఉపాధ్యాయుల పక్షాన ఎన్నో రకాల సేవ కార్యక్రమాలు చేయడంలో,పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటడం మరియు ఉచిత వితరణ మరియు ప్రచారం, జీవుల సంరక్షణ మరియు ఐక్య తల్లిదండ్రుల సంఘం ఆధ్వర్యంలో క్లాత్ సంచుల వితరణ కార్యక్రమాన్ని భారీ ఎత్తులో చేపట్టడం,పట్టెడన్నం కార్యక్రమంలో బాగాస్తుడు అయి అన్నార్తులకు ఆహారాన్ని నీటిని అందించడంలో ఆయన కృషి చేస్తున్నారని రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు మారుతీ రత్నా అన్నారు.వివిధ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడంలో, మట్టి గణపతి ప్రతిమల వితరణ, కరోనా కాలంలో ఆహారం,మాస్క్ ల వితరణ మరియు ఉపాధి కల్పన మరియు అన్వేషణ విభాగం చైర్మన్ యువతకు ఉపాధి అవకాశాలు ఇప్పించడం,రోడ్డు భద్రత పై ప్రచార కార్యక్రమంలలో ఆయన చేసిన కృషిని గుర్తించి అవార్డును ప్రధానం చేయడం పట్ల సంఘ కార్యవర్గం ఆనందాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఐక్య తల్లిదండ్రుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారుతి రత్నాకర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల బిక్షపతి,ఎ టి ఈ సి రాష్ట్ర విభాగం చైర్మన్ సోమయ్య,జిల్లా అధ్యక్షులు భూక్య పంతులు నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్రోజు మోహన్ చారి మరియు హరి హర క్షేత్రం అధ్యక్షులు సదా మోహన్ లు బాలు నాయక్ కు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు.




# భూమి కోసం భుక్తి కోసం పోరాటాలు చేసిన జిల్లా అదిలాబాద్ కేంద్ర మంత్రి నితిన్ గడ్కారీ

**అదిలాబాద్ జిల్లా నివాస్ న్యూస్ మే5**

ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కు ప్రత్యేక చరిత్ర ఉందని కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ అన్నారు. భూమికోసం భుక్తి కోసం ఎన్నో పోరాటాలు చేసిన ఆదివాసుల జిల్లా ఇది అని కొనియాడారు కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ లో సభ వేదికపై నుంచి జాతీయ రహదారులను ఆయన ప్రారంభించారు. పీఎం సడక్ యోజన కింద దేశవ్యాప్తంగా రోడ్లు నిర్మిస్తుందని ఆయన అన్నారు. రహదారులు మెరుగ్గా ఉంటేనే దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన వ్యాఖ్యానించారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అందరికీ నమస్కారం. బాగున్నారా.. అంటూ ప్రసంగాన్ని ప్రారంభించారు. నితిన్ గడ్కరీ మాట్లాడుతూ. పండిట్ దీన్ దయాళ్ సామాజిక చింతన మాకు ఆదర్శం.. మీ జిల్లాకు రావడం చాలా ఆనందంగా ఉంది నాకు మీ సమస్యలు వినే అవకాశం కలిగింది.. ఎక్కడైతే చీకటి ఉందో అక్కడ దీపం వెలిగించాలి.. గడ్చిరోలి జిల్లాలో ఒకప్పటి పరిస్థితి వేరు కానీ ఇపుడు పరిస్థి తులు మారుతున్నాయి.. పేదవారికి కూడు, గూడు, గుడ్డ అవసరం మేము దానికోసం పని చేస్తాం.. ప్రతి యువకుడు ఉపాధి పొందాలి.. నేను అగ్రికల్చర్ సైన్సులో పని చేసినందుకు 13 డాక్టరేట్ పొందాను.. ఏ ఊరిలో అయితే బావిలో ఒక గంట నీరు వచ్చేదో అదే ఊరిలో ఇపుడు 12 గంటలు నీరు సరఫరా అవుతుంది.. డబ్బులు డిపాజిట్ చేసినట్టు నీరు కూడా డిపాజిట్ చేయవచ్చు.. వాటర్ స్టోరేజ్ సామర్థ్యం పెంచడానికి డ్యాంలలో పూడిక తీశాం.. నేషనల్ హైవే అథారిటీ తరపున రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆశించ కుండా బావుల్లో, చెరువుల్లో పూడిక తీయడానికి మేము సిద్ధంగా ఉన్నాం.. దీని వల్ల రైతులకు లాభం చేకూరుతుంది. నీటి కోసం రైతుల ఆత్మహత్యలు ఆగుతాయి.. నేను ముంబాయిలో మంత్రిగా ఉన్న కాలంలో వాజ్ పెయి ఆదేశంతో గ్రామాలకు కనెక్టివిటీ చేసే కార్యక్రమం నా వయస్సు 33 ఏళ్ళు ఉన్నప్పుడు చేపట్టాను.. ఇదే ఇప్పటి ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన.. తెలంగాణలో రహదారులు బాగు చేసి, ప్రజలకు సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇస్తున్నాం.. నేను మంత్రిగా బాధ్యతలు తీసుకున్న కొత్తలో 2,511 కిలో మీటర్ ఉండగా ఇపుడు దాదాపు 5000 కిలోమీటర్లు పెంచాం.. తెలంగాణలో ఇంకా 2లక్షల కోట్ల రూపాయల పనులు చేపడతాం.. ఇది ట్రైలర్ మాత్రమే పిక్చర్ ఇంకా మిగిలి ఉంది. తెలంగాణ ఆదివాసీ జిల్లాలైన ములుగు , అదిలాబాద్ జిల్లాలకు కూడా వెళ్లేందుకు జాతీయ రహదారుల కనెక్టివిటీ కలుపుతాం.. రాష్ట్ర అభివృ ద్ధికి నీరు, ట్రాన్స్పోర్ట్, విద్యు త్, చాలా అవసరం అవి ఉంటే రాష్ట్రాలు అభివృద్ధి చెందుతాయి.. 17 వేల కోట్ల ఖర్చుతో లక్ష కోట్లతో గ్రీన్ ఎక్స్‌ప్రెస్ హైవే నిర్మాణం చేస్తున్నాం.. 4500 కోట్లతో తెలంగాణలో గ్రీన్ వే పనులు ప్రారంభమ య్యాయి. ఆసియాలో అన్నిటికంటే పెద్ద టన్నెల్ నిర్మాణం చేపడుతున్నాం.. దానికి సంబంధించి పనులు కొంత మేర పూర్తయ్యాయి.. సూరత్ నుంచి నాసిక్, అహ్మద్ నగర్, షోల పూర్ కర్నూలు, హైదరాబాద్ కన్యాకుమారి, కొచ్చి, త్రివేంద్రం బెంగళూర్ లను కలిపేలా గ్రీన్ వే నిర్మాణం చేపడుతున్నాం.. భిన్నత్వంలో ఏకత్వమే మన ప్రత్యేకత, అలాంటి సంస్కృతులను ఈ గ్రీన్ జాతీయ రహదారులు కలుపుతాయి.. 491 కోట్ల రూపాయలతో అదిలాబాద్ నుంచి బేల పనులు మంజూరు చేశాం.. ఆర్మూర్ జగిత్యాల మంచిర్యాల 5వేల కోట్లతో, 132 కిలోమీటర్ల దూరం జాతీయ రహదారి మంజూరు చేస్తున్నాం.. జగిత్యాల నుంచి కరీంనగర్ జాతీయ రహదారి రాబో యే 3నెలల్లో ప్రారంభం అవుతుంది.. నాగ్ పూర్ నుంచి హైదరబాద్ వరకు 471 కిలోమీటర్ల ఆరు లైన్ల జాతీయ రహదారి నిర్మాణం చేపడుతున్నా మని కేంద్రమంత్రి అన్నారు.




# రోడ్డు ప్రమాదంలో బిఎస్ఎఫ్ జవాన్ మృతి



**మహబూబాబాద్ జిల్లానివ స్ న్యూస్ మే 5**

కొత్తగూడ మండలం పెగడపల్లి శివారులో ద్వి చక్ర వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొన్న ఘటనలో మద్దెల ప్రకాష్ అనే బిఎస్ఎఫ్ జవాన్ తీవ్ర గాయాలు. పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ... మృతి. మృతుడు ప్రకాష్ జమ్మూ కాశ్మీర్లో విధులు నిర్వహిస్తుండగా.... స్వగ్రామం గంగారం మండలం అందుగుల గూడెం చెందినవాడిగా గుర్తింపు. గత ఐదు రోజుల క్రితం సెలవుల పై వచ్చిన ప్రకాష్ పెగడపల్లి లో విందుకు హాజరై వస్తుండగా ఈ ఘటన సంభవించింది

# ఆధార్ తరహాలో రైతులకు 11 అంకెలతో విశిష్ట గుర్తింపు కార్డులు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 5**

కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన రైతుల నమోదు (ఫార్మర్ రిజిస్ట్రీ) ప్రాజెక్టు సోమవారం తెలంగాణలో ప్రారంభం కానుంది. మొదటగా వ్యవసాయశాఖ కార్యాలయాల్లో నమోదుకు అవకాశం కల్పించారు. త్వరలో మీ సేవ కేంద్రాల్లోనూ నమోదు చేసుకోవచ్చు. ఆధార్ సంఖ్యతో అనుసంధానమైన పట్టాదారు పాసుపుస్తకంలోని భూయాజమాన్య వివరాల నమోదు ద్వారా రైతుకు గుర్తింపుకార్డును కేటాయిస్తారు. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్, పంటల బీమా, మౌలిక సదుపాయాలహాకల్పన సహా పలు పథకాలు అమలు చేస్తోంది. సరైన గణాంకాలు, ధ్రువీకరణలు, నమోదు వివరాలు లేక రైతులకు సకాలంలో పథకాలు అందడంలేదని కేంద్రం గుర్తించింది. ప్రస్తుతం అన్ని రాష్ట్రాలలోని భూములు, పంటల వివరాలే కేంద్రానికి అందుతున్నాయి. రైతుల వారీగా పంటల వివరాలు, ఇతరత్రా సమాచారం అందడం లేదు. వ్యవసాయ శాఖ డిజిటలీకరణకు ఇది సమస్యగా మారింది. వీటన్నింటికీ పరిష్కారంగా విశిష్ట గుర్తింపు సంఖ్యతో ప్రత్యేక కార్డులు జారీచేయాలని నిర్ణయించింది. ఇప్పటికే 19 రాష్ట్రాలు కేంద్రంతో ఒప్పందం చేసుకొని నమోదు ప్రక్రియను పూర్తిచేశాయి. తెలంగాణలోహా వాయిదా పడిన ఈ కార్యక్రమాన్ని సోమవారం నుంచి 'అగ్రిస్టాక్ తెలంగాణ ఫార్మర్ రిజిస్ట్రీ' పేరుతో అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.హా మండల వ్యవసాయ అధికారులు (ఎంఏవో), వ్యవసాయ విస్తరణాధికారుల (ఏఈవో)కు శిక్షణ ఇచ్చింది.విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదుకు భూయాజమాన్య పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్, ఫోన్ నంబర్‌తో హా ఎంఏవో లేదా ఏఈవో వద్ద నమోదు చేసుకోవాలి. అనంతరం లబ్ధిదారుకు ఓటీపీ వస్తుంది. దాని ధ్రువీకరణ ద్వారా విశిష్ట గుర్తింపు సంఖ్యను కేటాయిస్తారు. ఈ సంఖ్యను కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుకు అనుసంధానం చేస్తారు. పీఎం కిసాన్‌లో తదుపరి విడత నిధుల విడుదలకు దీనినే ప్రామాణికంగా తీసుకుంటామని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది.

రాష్ట్రంలో పథకాలకు సంబంధం లేదు

రైతుల విశిష్ట సంఖ్యకు.. రాష్ట్రంలో అమలయ్యే రైతుభరోసా, రుణమాఫీ పథకాలకు ఎలాంటి సంబంధం లేదని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు.. రాష్ట్రంలో చట్టబద్ధ భూయాజమాన్య హక్కు కల్పించదని, రెవెన్యూశాఖ వద్ద ఉన్న భూ యాజమాన్య వివరాలే ప్రామాణికంగా ఉంటాయని వ్యవసాయశాఖ పేర్కొంది

# వైద్యుల నిర్లక్ష్యం... కడుపులో బ్యాండేజి ఉంచి కుట్లు

**హనుమకొండ నివాస్ న్యూస్ మే 5**

కమలాపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యం వెలుగులోకి వచ్చింది. వారం క్రితం మహిళకు సిజేరియన్ చేసి ప్రసవం చేసిన కమలాపూర్ ఆస్పత్రి వైద్యులు.. కడుపులో బ్యాండేజి ఉంచి అలాగే కుట్లు వేశారు. దీంతో బాలింతకు అనారోగ్య సమస్యలు తలెత్తాయి. మరోసారి ఆస్పత్రికి రావడంతో విషయం వెలుగులోకి వచ్చింది. విధుల్లో ఉన్న నర్సుకు ఫోన్ చేసిన వైద్యురాలు.. బ్యాండేజ్ ఎలా తీయాలో ఫోన్‌లోనే వివరించారు. అది తీసే క్రమంలో సిజేరియన్ సమయంలో బాలింతకు వేసిన కుట్లు ఊడిపోవడంతో తీవ్రంగా ఇబ్బంది పడింది. ప్రస్తుతం ఆమె ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నప్పటికీ.. వైద్యుల నిర్లక్ష్యంపై బాధితురాలి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాధ్యులైన డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి వద్ద ఆందోళనకు దిగారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆస్పత్రి వద్దకు చేరుకొని బాధితులకు సర్దిచెప్పి పంపించారు.



# భార్య ముక్కు అందంగా ఉందని కొరికేసిన భర్త



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 5**

భార్య ముక్కు అందంగా ఉందని కొరుక్కుతిన్నాడో భర్త. ఈ దారుణ ఘటన పశ్చిమ బెంగాల్‌లోని నదియా జిల్లాలో జరిగింది. శాంతీపుర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బేర్పారా ప్రాంతంలో భర్త బాపన్ షేక్‌తో కలిసి మధు ఖాతూన్ అనే మహిళ నివసిస్తోంది. ఈ నెల 2వ తేదీ తెల్లవారుజామున 3 గంటలకు బాపన్ షేక్ ఇంట్లో ఒక్కసారిగా అలజడి రేగింది. మధు ఖాతూన్ అరుపులు, కేకలు మార్మోగాయి. ఆమె ముక్కు, వేలు నుంచి తీవ్ర రక్తస్రావం జరిగింది. ఈ దారుణంపై తన తల్లితో కలిసి శాంతీపుర్ పోలీసు స్టేషన్‌కు వెళ్లిన మధుఖాతూన్.. భర్తపై ఫిర్యాదు చేసింది. "అవకాశం దొరికితే ముక్కును కొరికి తినేస్తానని నా భర్త అనేవాడు. చివరకు అన్నంత పనీ చేశాడు" అని అందులో పేర్కొంది.

# పోలవరం ప్రాజెక్ట్ సందర్శించిన అంతర్జాతీయ నిపుణుల బృందం



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 5**

ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలన దయాఫ్రం వాల్ పనులు ఎగువ కాపర్ డ్యాం పటిష్టత పై ఆరా తీసిన నిపుణుల బృందం

# నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి : ఎంపీడీవో రాజు

**నివాస్ న్యూస్ ప్రతినిధి** ఆలమూరు : అభివృద్ధిలో భాగంగా జరుగుతున్న నిర్మాణాలను నాణ్యత ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని ఇంచార్జ్ డిఎల్పిఓ ఎంపీడీవో ఎ.రాజు అన్నారు. మండలంలోని గుమ్మిలేరులో జలజీవన్ మిషన్ ద్వారా మంజూరైన రూ. 28 లక్షలతో 40 వేల లీటర్ల వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను ఆర్డబ్ల్యూఎస్ ఏఈ పి.పద్మ వెంట రాగా సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం జలజీవన్ మిషన్ ద్వారా అందిస్తున్న ఇంటింటి త్రాగునీరు పథకాన్ని అందించే లక్ష్యంలో భాగంగా ట్యాంక్ నిర్మాణం జరుగుతుందన్నారు. నిర్మాణాలు త్వరితగతన పూర్తి చేయాలని గుత్తేదారులకు ఆయన ఆదేశించారు. అలసత్వం వహించవద్దని, తగిన సలహాలు, సూచనలు

# కరీంనగర్ ప్రజావాణి యథాతథంగా నిర్వహణ



కరీంనగర్ నివాస్ న్యూస్ మే 5

కరీంనగర్, సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రేపటి (05.05.2025) నుండి యథాతథంగా నిర్వహించబడుతుందని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంతకుముందు భూభారతి అవగాహన సదస్సుల కారణంగా ఈ కార్యక్రమం తాత్కాలికంగా రద్దు చేయబడగా. ప్రస్తుతం తిరిగి ప్రజావాణిని మొదలు పెట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమ వినతిపత్రాలు సమర్పించవచ్చని ఆమె స్పష్టం చేశారు.


# పెద్దపల్లి బెట్టింగ్‌కు మరో ప్రాణం బలి!



కరీంనగర్, నివాస్ న్యూస్ మే 05

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం సెంటినరీ కాలనీ టీ2- 185 క్వార్టర్లో నివసిస్తున్న వేముల విజయ, రవిశంకర్ దంపతులకు ఇద్దరు కుమారులు ఆర్జీ-3 ఏరియా ఓసీపీ-2 పరిధిలోని సీ-5 కంపెనీలో వోల్వో ఆపరేటర్గా పనిచేస్తున్న చిన్న కొడుకు వేముల వసంత్ కుమార్ (27) అయితే కొంతకాలంగా ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు అలవాటు పడ్డ వసంత్ కుమార్ బెట్టింగ్ యాప్‌లో నష్టాలు రావడంతో గతంలో మందలించి రూ.4 లక్షల వరకు అప్పు తీర్చిన తండ్రి కానీ మళ్లీ ఆన్‌లైన్ బెట్టింగ్లకు పాల్పడి.. నష్టాలు రావడంతో ఎవరికీ చెప్పుకోలేక తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న వసంత్ కుమార్

# త్వరలో రానున్న మరో 9 వందేభారత్ రైళ్లు తెలుగు రాష్ట్రాలకు రెండు రైలు కేటాయింపు!



ఢిల్లీ హైదరాబాద్ నివాస్ న్యూస్ మీ 5

తొలి విడతగా 9 వందేభారత్ స్లీపర్ ట్రైన్ సర్వీసులు ప్రారంభించేలా రైల్వే శాఖ ప్రణాళికలు సిద్ధంచేసుకోంది. రెండు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు కేంద్రానికి సిఫార్సు చేసి అమోదం పొందిన వందేభారత్ స్లీపర్ రైళ్లు ఇవేలి విజయవాడ - వరంగల్ - అయోధ్య, వారణాసి సికింద్రాబాద్ - తిరుపతి


# ఏపీలో నేటి నుంచి ఆధార్ క్యాంపులు



అమరావతి నివాస్ న్యూస్ మే 5

ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా నేటి నుంచి రెండు విడతల్లో ఆధార్ క్యాంపులను నిర్వహించనున్నట్లు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. 2025, మే5 నుంచి 8వ తేదీవరకు ఒక విడత, 12 నుంచి 15వ తేదీ వరకు మరో విడతలో ఈ క్యాంపులను నిర్వహించనున్నట్లు తెలిపింది. 5 నుంచి 7, 15 నుంచి 17 ఏళ్ల మధ్య వయసుగల వారు ఈ ప్రత్యేక క్యాంపుల్లోని సేవలను వినియోగించుకోవాలని సూచించింది.

# కేఆర్ఎంబీ త్రిసభ్య కమిటీ సమావేశం



హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 5

నాగార్జునసాగర్ నీటిపై తెలంగాణ, ఏపీ మధ్య మరోసారి జల వివాదం తాగునీటి కోసం ఏపీ మరో 10 టీఎంసీలకూ ఇండెంట్ డెడ్ స్టోరేజ్ స్టేజ్‌లో సాగర్, శ్రీశైలం నీటి లెవల్స్ నీటి అవసరాలను కేఆర్ఎంబీకి వివరించిన తెలంగాణ అధికారులు

మరోవైపు.. పోలవరం ప్రాజెక్టు పరిశీలనకు నిపుణులు వస్తున్న నేపథ్యంలో సమావేశానికి హాజరు కాలేమని కేఆర్ఎంబీ కమిటీకి లేఖ రాసిన ఏపీ అధికారులు

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అడ్వాన్స్ టెక్నాలజీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మే 5

ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి చెందుతున్న ఐటి పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అడ్వాన్స్ డ్ టెక్నాలజీస్ లో యువతకు శిక్షణఇచ్చి, వర్క్ ఫోర్స్ ను సిద్ధం చేయడానికి ప్రఖ్యాత సంస్థ ఒరాకిల్ తో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక ఒప్పందం చేసుకుంది. రాష్ట్ర విద్య, ఐటి,ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రినారాలోకేష్ సమక్షంలో ఒరాకిల్, ఎపిఎస్ఎస్డీసి ప్రతినిధులు ఎంఓయుపైసంతకాలు చేశారు. దీనిద్వారా ఎంపిక చేసిన యువతకు ఒరాకిల్ యూనివర్సిటీ లెర్నింగ్ సబ్ స్క్రిప్షన్ కంటెంట్ ఉచితంగా లభిస్తుంది.

# ఐపీఎల్ 20 25 గెలిస్తేనే రేసులో హైదరాబాద్ సన్ రైజర్స్ ఢిల్లీతో నేడు కీలక మ్యాచ్

సన్‌రైజర్స్ హైదరాబాద్ - ఢిల్లీ క్యాపిటల్స్ - ప్రీ-మ్యాచ్ విశ్లేషణ
తేదీ: మే 5, 2025
సమయం: రాత్రి 7:30 గంటలకు
వేదిక: రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియం, హైదరాబాద్

హైదరాబాద్ నివాస్ న్యూస్ మే 5

సన్‌రైజర్స్ హైదరాబాద్ మరియు ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య 55వ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగనుంది. ఎస్ ఆర్ హెచ్.ఈ మ్యాచ్‌లో గెలిచి ప్లేఆఫ్ అవకాశాలను నిలుపుకోవాలని చూస్తోంది, అయితే డిసి తమ స్థానం బలపరచుకోవడానికి పోరాడుతోంది.

సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు స్థితి

ఎస్ ఆర్ హెచ్ఇప్పటివరకు 10 మ్యాచ్‌ల్లో 3 విజయాలు మాత్రమే సాధించి 9వ స్థానంలో ఉంది. గత మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ చేతిలో 38 పరుగుల తేడాతో ఓటమి ఎదుర్కొంది. ఈ మ్యాచ్‌లో గెలవకపోతే ఎస్ ఆర్ హెచ్. ప్లేఆఫ్ రేసు నుండి పూర్తిగా తప్పుకోవాల్సి ఉంటుంది. పాట్ కమిన్స్ నాయకత్వంలో ఈ మ్యాచ్‌లో గెలిచి తమ ఆశలను నిలుపుకోవాలని చూస్తోంది. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ బ్యాటింగ్‌లో మెరుగైన ప్రదర్శన చేయాలి. బౌలింగ్‌లో మహ్మద్ షమీ మరియు హర్షల్ పటేల్ కీలకంగా నిలుస్తున్నారు.

ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు స్థితి

డిసిఇప్పటివరకు 10 మ్యాచ్‌ల్లో 6 విజయాలు సాధించి 5వ స్థానంలో ఉంది. గత 6 మ్యాచ్‌ల్లో 2 మాత్రమే గెలిచి, ప్లేఆఫ్ రేసులో నిలవడానికి ఈ మ్యాచ్‌లో గెలవాల్సిన అవసరం ఉంది. కె ఎల్. రాహుల్, ఫాఫ్ డుప్లెసిస్ బ్యాటింగ్‌లో కీలకంగా నిలవాలి. బౌలింగ్‌లో మిచెల్ స్టార్క్ మరియు కుల్దీప్ యాదవ్ ఎస్ ఆర్ హెచ్ బ్యాటింగ్‌ను కట్టడి చేయడానికి ప్రయత్నించనున్నారు.

పిచ్ నివేదిక




రాజీవ్ గాంధీ స్టేడియం పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలంగా ఉంటుంది. ఈ సీజన్‌లో ఇప్పటికే 200కి పైగా స్కోర్లు నమోదయ్యాయి. టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ చేయడం మంచిదని భావిస్తున్నారు.

ముఖాముఖీ రికార్డు

మొత్తం మ్యాచ్‌లు: 25

ఎస్ ఆర్ హెచ్ విజయాలు: 13

డిసి విజయాలు: 12

కీలక ఆటగాళ్లులి ఎస్ ఆర్ హెచ్ - ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, పాట్ కమిన్స్

డిసి - కే ఎల్ రాహుల్, ఫాఫ్ డుప్లెసిస్, మిచెల్ స్టార్క్

ఈ మ్యాచ్ ఎస్ ఆర్ హెచ్.కు ప్లేఆఫ్ అవకాశాలను నిలుపుకోవడానికి, - కు టాప్-4 స్థానం కోసం పోటీ చేయడానికి కీలకంగా మారింది.

# మండల, జిల్లా స్థాయి అధికారుల వద్ద మంత్రి పేరు గాని జిల్లా అధ్యక్షుల వారి పేరు గాని వాడుకుంటే సహించేది లేదు

## మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి

మంగపేట మండలం నివాస్ న్యూస్ ప్రతినిధి మే 5

ఇటీవల కొందరు ఇసుక కాంట్రాక్టర్లు ఎం ఆర్ ఓ ఎంపీడీఓ, పోలీస్ స్టేషన్ లతో పాటుగా కొన్ని గౌవర్నమెంట్ ఆఫీస్ లలో మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షులు అశోకన్న లతో మాట్లాడినం, వారి మనుషులం వారు చెప్పారు అని ఎవరైనా అధికారుల దగ్గర కి వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సింది గా తెలియజేస్తూ అదేవిధంగా జిల్లా, మండల అధికారుల దగ్గర వారీ వారీ ప్రయోజనం కోసం మా నాయకుల పేరు వాడితే ఎంతటి వారైనా తప్పకుండ చర్యలు తీసుకోబడుతాయి అని అదేవిధంగా ఇసుక కాంట్రాక్టర్లు లీగల్ గా రూల్ టు రూల్ గానే చేసుకోవాలి అంతే కానీ ఇల్లీగల్ గా నాయకులు ఎవరైనా వచ్చినా వారి పై చర్యలు తీసుకోవాలి క్రమశిక్షణ తప్పితే ఎంతటి వారు అయినా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చర్యలు తీసుకుంటాం అని తెలిపింది



# అర్జీదారుని సంతృప్తే లక్ష్యం కావాలి: కలెక్టర్

నివాస్ న్యూస్ ప్రతినిధి

అమలాపురం : విభిన్న అర్జీల పరిష్కారంలో అర్జీదారుని సంతృప్తే లక్ష్యంగా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆర్ మహేష్‌కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో ఆయన జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, డిఆర్ఓ రాజకుమారి, డ్వామా, డిఆర్డిఎ పీడీలు మధుసూదన్, జయచంద్ర గాంధీ, ఎన్‌డిసి కృష్ణమూర్తి, డిఎల్‌డిఒ రాజేశ్వరరావులతో కలిసి అర్జీదారుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్జీదారుల నుంచి సుమారు 200 అర్జీలు స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి అర్జీ స్థాయిని అంచనా వేసి రిక్వెస్ట్ లేదా ఫిర్యాదు విశ్లేషించి సత్వరమే స్పందిస్తూ హేతుబద్ధత కలిగిన పరిష్కారం చూసినప్పుడే వివిధ సమస్యలకు పరిష్కారం సాధ్యం అవుతుందన్నారు. గడువు దాటిన అర్జీలు లేకుండా, ఒకసారి ఒక అంశంపై సమర్పించిన అర్జీ మరల అదే అంశంపై పునరావృతం కాకుండా మెలకువలు పాటించాలన్నారు. పెండింగ్లో ఉన్న అర్జీలను సత్వర పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య పరిష్కారం దిశలో క్షేత్ర స్థాయి నుంచి సమగ్ర సమాచారం తెలుసుకుని




పరిష్కారం చూపాలని సూచించారు. ప్రభుత్వ సేవలపై అర్జీదారుల సంతృప్తి స్థాయిలను మెరుగుపరచాలన్నారు. ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలు, వినతుల పరిష్కారంలో ప్రజల్లో సంతృప్తి స్థాయి మరింత పెంచేలా కృషి చేయాలన్నారు. ఆసుపత్రుల్లో వైద్య సేవలు, వైద్యులు అందుబాటు, గ్రామాల్లో పారిశుద్య సేవలకు సిబ్బంది అందుబాటులో ఉండటం లాంటి అంశాల్లో ఇంకా సంతృప్తి పెరగాల్సిన అవసరముందన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా అందిన అర్జీలకు త్వరితగతిన నాణ్యమైన పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ నమోదవుతున్న అర్జీలకు నిర్ణీత గడువులోగా పరి ష్కారం చూపాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అర్జీదారుల సమస్యను సావధానంగా, ఓపిగ్గా విని పరిష్కార మార్గాన్ని తెలపాల్సిన బాధ్యత అధికారులపై ఉంద న్నారు. ఎన్నో వ్యయ ప్రయాసల కోర్చి వేదిక కార్యక్రమానికి విచ్చేసే అర్జీదారుల సమస్య పరి ష్కారం అవుతుందనే నమ్మకాన్ని వారిలో కలిగిం చాలన్నారు. అర్హతను పరిశించాలని, అనర్హత ఉంటే తగిన కారణాలను అర్జీదారునికి వివరించాలన్నారు. పరిష్కారమైన అర్జీదారులతో ఐవిఆర్ఎస్ ద్వారా ఉన్న తాధికారులు వారి సంతృప్తి స్థాయిని తెలుసు కోవడం జరుగుతుందన్నారు. ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో స్వయంగా వెళ్లి క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# విశాఖలో విషాదం....చెట్టుకూలి మహిళ మృతి

నివాస్ న్యూస్ ప్రతినిధి

ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం) విశాఖలో సోమవారం విషాదం చోటుచేసుకుంది. సీతమ్మధారలోని ఎఎంజి హాస్పిటల్ వద్ద భారీ వృక్షం కూలి ద్విచక్ర వాహనంపై వెళ్తున్న మహిళపై పడడంతో అమె మృతి చెందారు. ఈ సంఘటన ఎంవిపి.పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖకు చెందిన పూర్ణిమ (40) ఎఎంజి హాస్పిటల్‌కు ఎదురుగా ఉన్న సరిత ఎంక్లేవ్ నాలుగో అంతస్తులో నివాసముంటున్నారు. ఇంట్లోకి సరుకులు తెచ్చుకునేందుకు బయటకు వచ్చారు. ద్విచక్రవాహనంపై వెళ్తుండగా ఆమెపై చెట్టు పడిపోవడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. ఆమె భర్త తూర్పుగోదావరి జిల్లాలో బ్యాంకు ఉద్యోగిగా పనిచేస్తున్నారు. వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. చెట్టు కూలడంతో అక్కడే ఉన్న కారు, ద్విచక్ర వాహనం, ట్రాక్టర్ ధ్వంసమయ్యాయి. ప్రమాద స్థలాన్ని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, స్థానిక కార్పొరేటర్ పద్మా రెడ్డి పరిశీలించారు. అధికారుల నిర్లక్ష్యం వల్లే చెట్టు కూలి పూర్ణిమ చనిపోయారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వేసవిలో భారీ వృక్షాలు ఎండిపోయి, కొమ్మలు ఊడి పడుతూ ఉంటాయన్న విషయం తెలిసినప్పటికీ జివిఎంసి హార్టికల్చర్ విభాగం అధికారులు ఎటువంటి చర్యలూ చేపట్టలేదని తెలిపారు. అయితే, మహిళ మృతిచెందిన ఘటన తరువాత జివిఎంసి స్పందించింది. ఆ ప్రాంతంలో చెట్ల కొమ్మలను తొలగించే పనులను క్షేత్రస్థాయిలో చేపట్టింది.




# ఉపాధి వేతనదారులకు పరిహారం పెంపు

నివాస్ న్యూస్ ప్రతినిధి

అమరావతి : ఉపాధి హామీ పథకంలో పని ప్రదేశంలో జరిగిన ప్రమాదాల్లో గాయాలపాలైన, మరణించిన వేతనదారులకు అందించే ఆర్థిక సాయాన్ని పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇందుకు 2006 జులై 29న ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులు 303కు సవరణలు చేశారు. ఈ ఉత్తర్వుల్లో ప్రమాదంలో గాయాల వల్ల శాశ్వత అంగవైకల్యం ఏర్పడితే చెల్లించే నష్టపరిహారాన్ని రూ.25 వేల నుంచి రూ.లక్షకు పెంచుతూ సవరణ చేశారు. పూర్తిగా పక్షవాతం సంభవించి కదల్లేని స్థితికి వెళితే చెల్లించే పరిహారం రూ.50 వేల నుంచి రూ.2 లక్షలకు పెంచుతూ, పని ప్రదేశంలో ప్రమాదాల్లో 6 ఏళ్ల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలు శాశ్వత అంగవైకల్యాన్ని పొందితే చెల్లించే పరిహారాన్ని రూ.25 వేల నుంచి రూ.లక్షకు పెంచుతూ ఉత్తర్వులను సవరించారు. పని ప్రదేశంలో వేతనదారులు లేక పిల్లలు మరణిస్తే వారికి చెల్లించే రూ.50 వేల ఎక్స్‌గ్రేషియోను రూ.2 లక్షలకు పెంచుతూ సవరణ చేశారు. ఇందుకు అనుగుణంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్‌ను ఆదేశించారు.

# భారత రక్షణ వెబ్‌సైట్లు టార్గెట్- పాకిస్థానీ హ్యాకర్ల సైబర్ దాడులు



న్యూఢిల్లీ, నివాస్ న్యూస్ ప్రతినిధి పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఉద్రిక్తతలు నెలకొన్న వేళ భారత్‌పై పాకిస్థాన్ సైబర్ దాడులకు దిగినట్లు తెలుస్తోంది. భారత రక్షణ వైబ్‌సైట్లు లక్ష్యంగా పాకిస్తానీ హ్యాకర్లు సైబర్ దాడులు చేసినట్లు సమాచారం. ఈ మేరకు పాకిస్థానీ హ్యాకర్లు ప్రకటించినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇండియన్ మిలిటరీ ఇంజనీరింగ్ సర్వీస్, మనోహర్ పారికర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డిఫెన్స్ స్టడీస్ అండ్ అనాలిసిస్ సంస్థలపై హ్యాకింగ్ చేసి విలువైన సమాచారాన్ని సేకరించినట్లు వారు పేర్కొన్నట్లు చెప్పాయి.

రక్షణ మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఆర్మర్డ్ వెహికల్ నిగమ్ లిమిటెడ్ అధికారిక వెబ్‌సైట్‌ను శాశ్వతంగా క్లోజ్ అయ్యేలా హ్యాకర్లు ప్రయత్నించినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. దీంతో వెబ్‌సైట్‌ను క్షుణ్ణంగా ఉద్దేశపూర్వకంగా ఆడిట్ చేయడానికి ఆఫ్‌లైన్‌లో ఉంచినట్లు చెప్పాయి. అదే సమయంలో సైబర్ భద్రతా నిపుణులు, ఏజెన్సీలు చురుకుగా పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నాయి.

భద్రతా మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడానికి, డిజిటల్ రక్షణను బలోపేతం చేయడానికి, తదుపరి చొరబాటు ప్రయత్నాల నుంచి రక్షణ కల్పించడానికి అధికారులు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపాయి. భవిష్యత్తులో సైబర్ బెదిరింపుల వల్ల ఎలాంటి నష్టం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంపై దృష్టి సారించినట్లు వెల్లడించాయి.

అయితే పహల్గాం ఉగ్రదాడితో సమయంలో పాక్ హ్యాకర్లతో ముప్పు పొంచి ఉందని నిఘా వర్గాలు ఇప్పటికే హెచ్చరించాయి. ఆ తర్వాత పాక్ కోసం పనిచేసే హ్యాకర్లు ఆర్మీ కాలేజ్ ఆఫ్ నర్సింగ్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. భారత్‌లో పది లక్షల సైబర్ దాడులకు పాల్పడినట్లు మహారాష్ట్ర సైబర్ విభాగం వెల్లడించింది. మరికొన్ని ప్రభుత్వ వెబ్‌సైట్లను హ్యాక్ చేయడానికి ప్రయత్నించగా సైబర్ భద్రతా సంస్థలు వాటిని తిప్పికొట్టినట్లు పేర్కొంది.

ఇటీవల జమ్ము మున్సిపల్ కార్పొరేషన్‌పై సైబర్‌దాడి జరిగిందని కీలకమైన డేటాను హ్యాకర్లు చోరీ చేశారని అధికారులు వెల్లడించారు. దీంతో ప్రభుత్వ డేటాకు సంబంధించిన అనేక సర్టిఫికెట్లు పోయినట్లు తెలిపారు. అయితే భారత ప్రభుత్వం ఇప్పటికే సైబర్ సెక్యూరిటీ అలర్ట్ జారీ చేసింది. ప్రభుత్వంలోని అన్ని మంత్రిత్వ శాఖలు, ఏజెన్సీలు తమ సైబర్ సెక్యూరిటీని మరింత కట్టుదిట్టం చేసుకోవాలని అధికారులకు సూచించింది.

# అంతరిక్షంలో యుద్ధ విన్యాసాలు.. ఇస్రో మరో ఘనత.. పాక్‌తో ఉద్రిక్తతల వేళ..



న్యూఢిల్లీ,నివాస్ న్యూస్ ప్రతినిధి అంతరిక్షంలో చైనా ఉపగ్రహాలను వాడుతూ మిలటరీ స్టైల్‌లో "డాగ్‌ఫైట్స్" చేసిందని అమెరికా గత నెల ఆరోపించింది. ఇప్పుడు భారత్ కూడా అదే తరహా ''డాగ్‌ఫైట్స్''ను విజయవంతంగా నిర్వహించింది. పాక్‌తో ఉద్రిక్తతలు నెలకొన్న వేళ ఇస్రో ఈ ప్రయోగాన్ని చేపట్టడం గమనార్హం.

సాధారణంగా డాగ్‌ఫైట్ అనేది ఒక రకమైన గగనతల యుద్ధం. దీనిలో రెండు లేదా అంతకంటే ఎక్కువ యుద్ధ విమానాలు ఒకదానికొకటి చాలా దగ్గరగా వెళ్తాయి. గగనతలంలో వేగంగా ప్రయాణిస్తూ శత్రు దేశ విమానాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నిస్తాయి.

ఆ సమయంలో శత్రు దేశ యుద్ధ విమానం నుంచి తప్పించుకోవడానికి మరో యుద్ధ విమానం చాలా వ్యూహాత్మక రీతిలో గింగిరాలు తిరుగుతూ ఉంటుంది. మొదటి ప్రపంచ యుద్ధం, రెండో ప్రపంచ యుద్ధం సమయాల్లో గగనతలంలో ఈ రకమైన పోరాటాలు సర్వసాధారణంగా జరిగాయి. ఇప్పుడు ఇదే రీతిలో అంతరిక్షంలో యుద్ధాలు చేసే సామర్థ్యాలను పెంచుకోవడానికి అగ్ర దేశాలు పోటీ పడుతున్నాయి. దీన్నే శాటిలైట్ డాగ్‌ఫైట్ అంటారు.

అంతరిక్షంలో "డాగ్‌ఫైట్" ఇలా?

అంతరిక్షంలో "డాగ్‌ఫైట్" అంటే ఉపగ్రహాలు ఒకదానికొకటి చాలా దగ్గరగా కదులుతాయి. వేగంగా వెళ్తూ విన్యాసాలు చేస్తాయి. గగనతలంలో ఫైటర్ జెట్‌లు పోరాటంలో పాల్గొన్నట్లుగానే అంతరిక్షంలో ఉపగ్రహాలు కూడా పోరాటంలో పాల్గొంటాయి. ఇప్పటి వరకు ప్రపంచంలో అంతరిక్ష యుద్ధాలు జరగలేదు.

"భవిష్యత్తులో యుద్ధాలు అన్నీ అంతరిక్షంలోనే.." అన్న భయాలు మాత్రం ఉన్నాయి. ఒకవేళ అంతరిక్షంలో యుద్ధం జరిగితే శత్రుదేశ ఉపగ్రహాలపై దాడి చేయడం, మన ఉపగ్రహాలను రక్షించుకోవడం వంటి వాటిని సాధన చేసేందుకు ఇస్రో తాజాగా శాటిలైట్ డాగ్‌ఫైట్ ప్రయోగాన్ని విజయవంతంగా చేసింది. అంతరిక్షంలో మన దేశ శక్తిని చాటింది. ఇస్రో ఇటువంటి ప్రయోగం చేయడం ఇదే తొలిసారి.

అంతరిక్ష "డాగ్‌ఫైట్"లో ఫైటర్ జెట్‌లు పాల్గొనవు. అంతరిక్ష "డాగ్‌ఫైట్"లో ఉపగ్రహాలే పాల్గొంటాయి. ఇందులో భాగంగా శత్రుదేశ ఉపగ్రహంపై నిఘా పెట్టడానికి, వాటి దాడి నుంచి తప్పించుకోవడానికి లేదా దాడి చేయడానికి ప్రయత్నిస్తాయి. ఇది అంతరిక్ష వెర్షన్ "డాగ్‌ఫైట్" లాంటిది. "ఉపగ్రహం వర్సెస్ ఉపగ్రహం" ఫైట్ అనమాట.

ఇస్రో ఇలా సాధించింది..

ఇస్రో ప్రస్తుతం స్పేడెక్స్ మిషన్‌ను కొనసాగిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ఛేజర్ (ఎస్ డి ఎక్స్ 01), టార్గెట్ (ఎస్ డి ఎక్స్ 02) అనే శాటిలైట్లు గంటకు 28,800 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్తుంటాయి.

అంటే, కమర్షియల్ ప్యాసింజర్ జెట్ల కంటే 28 రెట్లు వేగంగా వెళ్తాయి. వీటిని పరస్పరం దగ్గరకు తీసుకురావడం వంటి ప్రయోగాలను ఇస్రో విజయవంతంగా ముగించింది. అంతరిక్షంలో "డాగ్‌ఫైట్" వంటి విన్యాసం ఇది.

ఇస్రో చేపట్టిన ఒరిజినల్ మిషన్‌లో అసలు ఈ "డాగ్‌ఫైట్" జాబితాలో లేదు. అయితే, ఇంధన నిర్వహణ ప్రక్రియను మరింత బాగా కొనసాగించడానికి ఈ ప్రయోగాన్ని చేపట్టింది. మిషన్ పూర్తి అయిపోయిన తర్వాత మిగిలిపోయిన ఇంధనాన్ని ఇస్రో ఉపగ్రహ విన్యాసాలను చేయడానికి ఉపయోగిస్తోంది.

ఇప్పటికే ఇస్రో రెండు సార్లు డాకింగ్, అన్‌డాకింగ్ పూర్తి చేసింది. గత నెల 21న ఒక శాటిలైట్ నుంచి మరో శాటిలైట్‌కు విద్యుత్‌ను బదిలీ చేసింది. ఈ ప్రక్రియ ద్వారా హీటర్ ఎలిమెంట్ పనిచేసేలా చేశారు. ఈ ప్రయోగాల అనంతరం శాటిలైటర్లలో సుమారు 50 శాతం ఇంధనం మిగిలిపోయింది.

చైనా స్పేస్ డాగ్‌ఫైట్స్ వంటి సామర్థ్యాన్ని ప్రదర్శించిన వేళ భారత్ కూడా ఇటువంటి విజయమే సాధించడం గమనార్హం. స్పేడెక్స్ మిషన్‌తో ఇప్పటికే భారత్ డాకింగ్ సాంకేతికతను ప్రదర్శించింది. ఇంతకు ముందు రష్యా, అమెరికా, చైనా దేశాలు ఇందులో విజయవంతమయ్యాయి.

పాక్‌తో ఉద్రిక్తతల వేళ..

పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. సింధూ జలాల ఒప్పందం నిలిపివేత సహా పాక్‌పై ఇప్పటికే భారత్ పలు చర్యలు తీసుకుంది. పాక్‌లోని ఉగ్రవాదులకు బుద్ధి చెప్పేలా భారత్ సైనిక చర్యకు దిగే అవకాశం ఉందని అంచనాలు నెలకొన్నాయి. భారత్-పాక్ మధ్య యుద్ధం జరుగుతుందా? అన్న సందేహాలూ వస్తున్నాయి. ఈ సమయంలో ఇస్రో స్పేస్ "డాగ్‌ఫైట్స్" ప్రయోగాన్ని విజయవంతంగా నిర్వహించడం గమనార్హం.

# ఆర్టీసీ కార్మికుల సమ్మెపై సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు



హైదరాబాద్, నివాస్ న్యూస్ ప్రతినిధి ఆర్టీసీ కార్మికులు చేపట్టనున్న సమ్మె నిర్ణయంపై వెనక్కి తగ్గేది లేదంటూ ప్రభుత్వానికి వారు ఇప్పటికే స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ కార్మికులు చేపట్టనున్న సమ్మెపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. సోమవారం హైదరాబాద్‌లో జీ అవార్డులు 2025 ఫంక్షన్‌లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా?.. ఎందుకు మీ సమరం గతంలో లేని విధంగా మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా? అంటూ ఆర్టీసీ కార్మికులను ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రతీ నెలా రూ. 7 వేల కోట్లు ఆర్టీసీ ఉద్యోగులకు జీతాలుగా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. గత పాలకులు రూ. 8,500 కోట్లు రిటైర్మెంట్ బెనిఫిట్స్ బకాయిలు పెట్టి వెళ్లారని ఈ సందర్భంగా వారికి ఆయన గుర్తు చేశారు. అయితే కొన్ని రాజకీయ పార్టీలు తమపై ఆరోపణలు చేస్తున్నాయన్నారు. అవన్నీ గత ప్రభుత్వంలోని వాళ్లు చెల్లించకుండా పెండింగ్ పెట్టి వెళ్లిన బకాయిలేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కేవలం పదహారు నెలల్లో తమ ప్రభుత్వం రైతుల ఖాతాలకు రూ. 30 వేల కోట్ల నగదును బదిలీ చేసిందన్నారు. ఉచిత విద్యుత్ అని చెప్పి విద్యుత్ శాఖకు బకాయిలు పెట్టి వెళ్లారంటూ గత ప్రభుత్వంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యుత్ ఉత్పత్తికి బొగ్గు కొనుగోలు చేసి సింగరేణికి సైతం బకాయిలు పెట్టి వెళ్లిన ఘనత గత ప్రభుత్వానిదని ఆయన విమర్శించారు. ప్రాజెక్టులు నిర్మించామని చెప్పి..కాంట్రాక్టర్లకు సైతం బకాయిలు పెట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 11 శాతం వడ్డీకి అప్పులు తెచ్చారని.. ఇంతకంటే దుర్మార్గం ఉంటుందా? అంటూ బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదని.. మనమంతా కలిస్తేనే ప్రభుత్వమన్నారు. మనం పాలకులం కాదని సేవకులమని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పుడు సహకరించాల్సిన ఉద్యోగ సంఘాల నాయకులు.. సమరమని అంటున్నారని మండిపడ్డారు. ఎవరిపై సమరం ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారికి అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాల నాయకులపై లేదా? అంటూ కార్మిక జేఏసీ నేతలను ఆయన నిలదీశారు. ఉద్యోగ సంఘాల నాయకులకు తాను ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నానని.. ఏదైనా సమస్య ఉంటే చర్చించుకుందామన్నారు. మనం సమరం చేయడానికి ఇక్కడ లేమని.. ప్రజలకు సేవ చేయడానికే ఇక్కడ ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

ప్రజలపై యుద్ధం చేసి.. బాగుపడినవారు ఎవరూ లేరని గుర్తు చేశారు. ప్రభుత్వాన్ని అస్థిర పరిచాలనే రాజకీయ పార్టీల కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దంటూ కార్మికల నేతలకు ఆయన హితవు పలికారు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుందన్నారు. బాధ్యతగా వ్యవహరించాల్సిన మీరు.. బాధ్యత మరిచి వ్యవహరిస్తే తెలంగాణ సమాజం సహించదని హెచ్చరించారు. అప్పులు పుట్టినా ఏదైనా చేయొచ్చు.. కానీ ఎక్కడా అప్పు పుట్టడం లేదన్నారు. స్వీయ నియంత్రణనే దీనికున్న ఏకైక పరిష్కారమని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

ఉద్యోగ సంఘాల నాయకుల్లారా.. రాష్ట్ర ప్రభుత్వం మన కుటుంబం.. కుటుంబ పరువును బజారున పడేయొద్దంటూ కార్మిక సంఘాల నేతలకు ఆయన హితవు పలికారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నదని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నన్ను కోసినా వచ్చిన ఆదాయానికి మించి నేను ఏం చేయలేనని స్పష్టం చేశారు. ఆర్థిక విధ్వంసం చేసిన వ్యక్తి ఇపుడు ఫామ్ హౌస్‌లో హాయిగా పాడుకున్నారంటూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను పరోక్షంగా విమర్శించారు. ఉద్యోగ సంఘాల నాయకుల్లారా ఇప్పుడు కావాల్సింది సమరం కాదు సమయస్ఫూర్తి, సంయమనమని పేర్కొన్నారు. మీ అందరికీ విజ్ఞప్తి చేస్తున్నా తెలంగాణను మళ్లీ కోతుల గుంపునకు అప్పగించొద్దని సూచించారు. నాతో కలిసి రండి.. తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళదామని ఆర్టీసీ కార్మికులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు.

తెలంగాణలో పోలీసులు నూటికి నూరు శాతం శాంతి భద్రతలు కాపాడుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలబడి ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షించగలుగుతోందన్నారు. దేశ సరిహద్దుల్లోని సైనికుల్లా రాష్ట్రంలో శాంతి భద్రతలను పోలీసులు పరిరక్షిస్తున్నారని చెప్పారు. పోలీస్ ఉద్యోగం కత్తి మీద సాము లాంటిదని ఆయన అభివర్ణించారు. విధి నిర్వహణలో పోలీసులు చిత్తశుద్ధితో పని చేస్తున్నారు కాబట్టే మనం ప్రశాంతంగా ఉండ గలుగుతున్నామన్నారు. ప్రజా ప్రభుత్వంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల కుటుంబాలకు భరోసా అందిస్తున్నామని స్పష్టం చేశారు.

విధి నిర్వహణలో మరణించిన ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్లు.. అడిషనల్ ఎస్పీ,ఎస్పీ కుటుంబాలకు రూ.కోటిన్నర నగదు అందిస్తున్నామని గుర్తు చేశారు. విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలను ఆదుకునేందుకు ఈ ప్రజా ప్రభుత్వంలో అన్ని చర్యలు తీసుకున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. పోలీస్ పిల్లల భవిష్యత్ కోసం 50 ఎకరాల్లో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్‌ను ప్రారంభించుకున్నామని తెలిపారు. వారికి మంచి భవిష్యత్ అందించే బాధ్యత మాదని ఆయన స్పష్టం చేశారు.


డ్రగ్స్ నియంత్రణకు యాంటీ నార్కోటిక్స్ విభాగాన్ని ఏర్పాటు చేసుకున్నామన్నారు. మారుతున్న కాలంతో పాటు నేరగాళ్లు కొత్త పద్ధతులు అవలంబిస్తున్నారని గుర్తు చేశారు. సైబర్ క్రైమ్ నియంత్రణకు ఆ విభాగాన్ని మరింత బలోపేతం చేశామన్నారు. నేరం జరిగినప్పుడే కాదు..నేరం జరగకుండా నియంత్రించాల్సిన బాధ్యత సైతం పోలీసులపై ఉందని చెప్పారు.

# నష్టపోయిన రైతులకు ధైర్యం చెప్పండి



అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి అకాల వర్షాలు, ఈదురుగాలుల వల్ల నష్టపోయిన రైతులను పరామర్శించాలని, వారికి ధైర్యం చెప్పాలని వైసిపి నాయకులను పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశించారు. అందుబాటులో ఉన్న రీజనల్ కో-ఆర్డినేటర్లు, పార్టీ ముఖ్య నాయకులతో ఆయన ఫోన్లో మాట్లాడారు. కష్టకాలంలో ఉన్న రైతులకు అండగా నిలవాలన్నారు. అకాల వర్షాలకు పలుచోట్ల ధాన్యం తడిసిపోవడంతోపాటు అనేక ఉద్యాన పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. వర్షాలు వస్తాయని ముందుగా సమాచారం ఉన్న కల్లాల్లోని పంటలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలమైందని ఆగ్రహించారు. ఖరీఫ్‌లో ప్రతికూల వాతావరణం, కనీస మద్దతు ధరలు లభించక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, రబీ సీజన్లోనైనా తేరుకుందామనుకున్న వారికి తీవ్ర నష్టం వాటిల్లిందని వివరించారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు సహా పలుచోట్ల ప్రభుత్వం ధాన్యాన్ని సరిగ్గా సేకరించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పుడు అకాల వర్షాల వల్ల మరింతగా నష్టపోతున్నట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. ఉద్యాన పంటలూ దెబ్బతిన్నాయని, ఆయా ప్రాంతాల్లో నాయకులు పర్యటించి రైతులకు ధైర్యం చెప్పాలని, వారిని ఆదుకునేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని సూచించారు.

# ఆ రెండు దేశాలు సహకార స్ఫూర్తితో సమస్యలను పరిష్కరించుకోవాలి...





అమరావతి, నివాస్ న్యూస్ ప్రతినిధి ఇటీవల బంగాళాఖాతంలో జరిగిన ఐదు వేర్వేరు సంఘటనలలో తమిళనాడు కు చెందిన 24 మంది భారతీయ మత్స్యకారులకు సంబంధించిన సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని జనసేన అధినేత , ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ట్విట్టర్ వేదికగా పోస్టు చేశారు. "నాగపట్నం జిల్లాకు చెందిన ఈ మత్స్యకారులు సముద్రంలో జరిగిన ఘర్షణల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, గాయపడ్డారని తెలుసుకోవడం బాధాకరం, భారతదేశం.. శ్రీలంక మధ్య దీర్ఘకాలంగా కొనసాగుతున్న స్నేహపూర్వక సంబంధాల దృష్ట్యా, పునరావృతమయ్యే ఈ సంఘటనలను గమనించి, ఈ పునరావృత పరిస్థితులను స్నేహపూర్వకంగా పరిష్కరించాలని విదేశాంగ మంత్రిత్వ శాఖను కోరుతున్నాను" అని పోస్టు చేశారు. భారతదేశం, శ్రీలంక ప్రభుత్వాలు పరస్పర సహకార స్ఫూర్తితో ఈ సమస్యలను పరిష్కరించడానికి నిర్మాణాత్మక చర్చలు చేయడం అత్యవసరమని భావిస్తున్నట్లు డిప్యూటీ సీఎం అన్నారు. ఇరువైపులా మత్స్యకారుల భద్రత, గౌరవాన్ని నిలబెట్టడానికి నిరంతర ప్రయత్నాలు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

అమరావతే అవకాశాల రాజధానిగా నిలుస్తుంది..

"కాగా రాజధాని అమరావతి ప్రపంచస్థాయి, సర్వశ్రేష్ఠ రాజధానిగా నిలుస్తుంది. కేవలం ఆర్కిటెక్చర్, కాంక్రీట్ జంగిల్‌లా కాకుండా... జవాబుదారీతనానికి, న్యాయానికి, ప్రజాస్వామ్యానికి ప్రతీకగా నిలుస్తుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని మోదీ కలిసి అమరావతిని ప్రపంచస్థాయి రాజధానిగా తీర్చిదిద్దుతారు. మన యువత ఉద్యోగాల కోసం బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లాంటి నగరాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా... అమరావతే అవకాశాల రాజధానిగా నిలుస్తుంది"... అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాలు, జగన్ హయాంలో వారు ఎదుర్కొన్న కష్టాలను ప్రస్తావిస్తూ ఉద్వేగంగా ప్రసంగించారు.

నాడు చెప్పాం.. నేడు చేస్తున్నాం...అప్పట్లో దివి సీమ తుఫాను వచ్చి అందరి ఆశలు తుడిచిపెట్టినట్లు... గత ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తు, అమరావతి భవిష్యత్తును తుడిచిపెట్టింది. అమరావతి అంటే పరదాలు, సెక్షన్ 30, సెక్షన్ 144 మాత్రమే గుర్తుకు వచ్చేలా చేసింది. రాజధాని కోసం 34వేల ఎకరాలు ఇచ్చిన 29వేల పైచిలుకు రైతులు గత ఐదేళ్లు నలిగిపోయారు. రోడ్ల మీదకు వచ్చారు. ముళ్ల కంచెల మధ్య కూర్చున్నారు. లాఠీ దెబ్బలు తిన్నారు. కేసులు ఎదుర్కొన్నారు. ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారు. ఇలాంటి సమయంలో... తమ కన్నీళ్లు తుడిచే వారు ఉన్నారా... మా కష్టాలు ప్రధాని మోదీకి తెలుస్తాయా అని నన్ను అప్పట్లో అడిగారు. మోదీకి తెలియకుండా ఏదీఉండదు... అమరావతే శాశ్వత రాజధానిగా ఉంటుందని ఆనాడే మాట ఇచ్చాం.గత ప్రభుత్వంఈ త్యాగాన్ని అవమానించిందని పవన్ కల్యాణ్ అన్నారు.

# పోలీసులవి తప్పుడు అఫిడవిట్లు : హైకోర్టు వ్యాఖ్య



అమరావ:నివాస్ న్యూస్ ప్రతినిధి వైసిపి సానుభూతిపరుడు వర్రా రవీందర్ రెడ్డి కనబడటం లేదంటూ దాఖలైన హెబియస్ కార్పస్ పిటిషన్‌పై విచారణ వాయిదా పడింది. వచ్చే వాయిదానాడు తుది విచారణ జరుపుతామని హైకోర్టు ప్రకటించింది. ఈ కేసులోని ప్రతివాదులుగా ఉన్న పోలీస్ అధికారులు తప్పుడు అఫిడవిట్లు దాఖలు చేశారని తప్పుపట్టింది. హెబియస్‌కార్పస్ పిటిషన్ దాఖలు చేసి ఐదు మాసాలైందని, పిటిషన్‌పై విచారణ ముగిస్తామని ప్రకటించింది. తొలుత పిటిషనర్ తరపున న్యాయవాది వాదిస్తూ.. కోర్టు ఉత్తర్వులకు అనుగుణంగా రిజిస్ట్రార్ జ్యుడీషియల్ సమక్షంలో కర్నూలు టోల్ ప్లాజా సిసిటివిని పరిశీలించినట్లు చెప్పారు. రవీందర్‌రెడ్డితో పాటు మరో ఇద్దరు నిందితులను పోలీసులు నవంబర్ 8న టోల్ ప్లాజా వద్ద నిర్బంధంలోకి తీసుకున్నారని చెప్పారు. దీనికి చెందిన సిసిటివి ఫుటేజీని హైకోర్టు రిజిస్ట్రార్ జ్యుడీషియల్ వద్ద ఉంచినట్లు తెలిపారు. పోలీసులు నవంబర్ 8న నిందితులను అరెస్ట్ చేశారని, అయితే ఆ తర్వాత 11న అరెస్ట్ చేసినట్లు అఫిడవిట్లు వేశారని చెప్పారు. దీనిపై గవర్నమెంట్ అసిస్టెంట్ ప్లీడర్ స్పందిస్తూ, రిజిస్ట్రార్ జ్యుడీషియల్ వద్ద సిసిటివి ఫుటేజ్ పరిశీలన చేసినప్పుడు తాను కూడా ఉన్నట్లు చెప్పారు. దీనిపై పోలీసు అధికారుల నుండి వివరాలు తెప్పించుకుంటామని, గడువు ఇవ్వాలని కోరారు. ఇందుకు జస్టిస్ ఆర్ రఘునందన్‌రావు అనుమతినిస్తూ తదుపరి విచారణను జూన్ 17కు వాయిదా వేశారు. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టారనే కేసులో తన భర్తను పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకున్నారని, భర్త ప్రాణాలకు హాని ఉందని, కోర్టులో హాజరుపర్చేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతూ రవీందర్‌రెడ్డి భార్య కళ్యాణి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. పోలీసులు వివిధ ప్రాంతాల్లో తిప్పి తన భర్తను చిత్రహింసలకు గురిచేశారని ఆమె అభియోగం. ఈ కేసులో ఇటీవల హైకోర్టు, కర్నూలు టోల్ ఫ్లాజా సిసిటివి ఫుటేజీని పరిశీలించాలని ౖరిజిస్ట్రార్ జ్యుడీషియల్‌ను ఆదేశించింది.

# ఇజ్రాయిల్ తాజా దాడుల్లో 20 మంది పాలస్తీనియన్లు మృతి

గాజా :నివాస్ న్యూస్ ప్రతినిధి సోమవారం తెల్లవారుజాము నుంచే ఇజ్రాయిల్ సైన్యం గాజాపై దాడికి పాల్పడింది. ఈ దాడిలో 20 మంది పాలస్తీనియన్లు మృతి చెందారు. మరోవైపు గాజాలో ఆహార సరఫరాను ఇజ్రాయిల్ సైన్యం నిలిపివేసింది. దీంతో ఆకలికి తట్టుకోలేకే చాలామంది చనిపోతున్నారు. ఐక్యరాజ్యసమితి వినతి మేరకు ఇజ్రాయిల్ సైన్యం కేవలం.. గాజాలో సైనిక శిబిరాలకు మాత్రమే ఆహారాన్ని సరఫరా చేస్తామని చెప్పడంతో.. ఇజ్రాయిల్ ప్రమాదకరమైన వ్యూహంపై ఐక్యరాజ్యసమితితోపాటు పలు మానవతా సంఘాలు కూడా ఖండించాయి.

# వంశీపై భూ ఆక్రమణల కేసు

అమరావతి నివాస్ న్యూస్ ప్రతినిధి భూ ఆక్రమణలకు పాల్పడ్డారంటూ గన్నవరం పోలీసులు నమోదు చేసిన కేసులో తనకు ముందస్తు బెయిల్ ఇవ్వాలంటూ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ దాఖలు చేసిన పిటిషన్‌పై ఈ నెల 9న తీర్పు వెలువరిస్తామని హైకోర్టు ప్రకటించింది. వంశీ దాఖలు చేసిన పిటిషన్‌పై సోమవారం ఇరుపక్షాల వాదనలు ముగియడంతో తీర్పును వాయిదా వేస్తున్నట్ల జస్టిస్ టి మల్లికార్జునరావు ప్రకటించారు.

# సింగరాయకొండ లో ట్రాఫిక్ రూల్స్ కి వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవు.

ప్రతి వాహనం దారుడు పోలీసు రూల్స్ పాటించాల్సిందే,
రోడ్లమీద వాహనాలు పెట్టి. ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దు.
ప్రతిరోజు రెండు పూటలా పోలీస్ డ్రైవ్ నిర్వహిస్తున్నా వైనం.
సింగరాయకొండ సబ్ ఇన్స్పెక్టర్. బి మహేంద్ర.






సింగరాయకొండ **నివాస్ న్యూస్ ప్రతినిధి** ప్రకాశం జిల్లా సింగరాయకొండ పట్టణంలోని రోడ్లకు రెండు వైపులా, ప్రజలకు పాదచారులకు, వాహనదారులు ఇబ్బంది కలిగించినట్లయితే అలాగే ట్రాఫిక్ రూల్స్ కి వ్యతిరేకంగా వ్యవహరించినట్లయితే , అలాంటి వారి పట్ల తక్షణమే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అందులో ఎలాంటి సందేహం కూడా అక్కర్లేదని, స్థానిక ఆటోవాలాలకు ఎస్సై బి మహేంద్ర హెచ్చరించారు, వాహనం నడిపే ప్రతి వ్యక్తి కచ్చితంగా లైసెన్స్ ఆర్ సి ఇన్సూరెన్స్ వాహనానికి సంబంధించిన రికార్డు కాగితాలను తమ ఆధీనంలో ఉంచుకోవాలని ఎస్సై బి మహేంద్ర వాహనదారులకు సున్నితంగా హెచ్చరించారు, పోలీస్ వాహనంతో ప్రతిరోజు ఉదయం సాయంత్రం రెండు పూటలా ఎస్సై బి మహేంద్ర ఆధ్వర్యంలో క్రింది స్థాయి సిబ్బందిని వెంటబెట్టుకొని కందుకూరు రోడ్డు, జంక్షన్ వద్ద నుంచి, శివరామిరెడ్డి హాస్పిటల్ వరకు, రోడ్డుకు రెండు వైపులా ట్రాఫిక్ ను క్లియర్ చేసే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించడమే కాకుండా, జిల్లా పై స్థాయి పోలీస్ అధికారుల ఆదేశాలు తూచా తప్పకుండా పాటిస్తున్నాడని, ఎస్సై బి మహేంద్ర పట్ల అన్ని వర్గాల ప్రజలు ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు, అలియాస్ రామారావు ఇందులో భాగంగా సోమవారం సాయంత్రం పాకల రోడ్డు వద్ద ఒక కొయ్య మిషన్ వద్ద ఎస్సై బి మహేంద్ర తమ సిబ్బందితో ఆ ప్రదేశానికి చేరుకున్నారు, అక్కడ ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు, కొయ్య మిల్లు యాజమాని పలు రకాలకు సంబంధించిన చెట్లను కొమ్మలను పెద్దపెద్ద మానులను తన మిల్లుకి తూర్పు భాగాన డ్రైనేజీ కాలవకి దాటి రోడ్డు ప్రక్కన వాటిని వేసిన విషయం గమనించిన ఎస్సై బి మహేంద్ర వెంటనే, కొయ్య మిల్లు యజమానిని పిలిపించి, తక్షణమే ఈ చెట్ల పెద్దపెద్ద వస్తువులను ఈ ప్రదేశం నుంచి వేరే ప్రదేశానికి తరలించాలని ఎస్సై బీ మహేంద్రరి చేశారు, అలాగే తమ ట్రాక్టర్ను కూడా రోడ్డు పక్కన పార్కింగ్ చేయటం గమనించిన ఎస్సై బీ మహేంద్ర వెంటనే ఈ ప్రదేశంలో నుంచి మీ వాహనాన్ని వేరే చోటకి తరలించాలని అక్కడికక్కడే చెప్పడంతో, దిక్కుతోచని పరిస్థితుల్లో మిల్లు యజమానిని ఎస్సై బి మహేంద్ర ఆదేశాలు తక్షణమే పాటించి ఆ ప్రదేశంలో ట్రాఫిక్ రూల్స్ కి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టడం ఇటు ప్రజలు వాహనదారులు ఆయన పట్ల ప్రత్యేకంగా హర్ష%శీ% వ్యక్తం చేస్తున్నారు, అనంతరం పాకల రోడ్డు ప్రక్కనే ఒక షాపులోకి ఆకస్మికంగా తనికి వెళ్లిన ఎస్సై బి మహేంద్ర ఆ షాపులో పలు విధాలుగా పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించినాడు, అలాగే షాపు యజమానిని నిలిచి పలు రకాలుగా ఆయనకు ప్రశ్నలు వేసి తిరిగి సమాధానం రాబట్టుకున్నాడు ఈ ప్రదేశంలో ఎలాంటి మత్తు పదార్థాలు విక్రయించరాదని ఒకవేళ విక్రయిస్తే మీపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై బి మహేంద్ర హెచ్చరించారు, ఏది ఏమైనా పనికి సింగరాయకొండ మండలంలో గతంలో కంటే ఇప్పుడు శాంతిభద్రతలు పూర్తిస్థాయిలో మెరుగుపడ్డాయని పలు రాజకీయ పార్టీ నాయకులు అన్ని వర్గాల ప్రజలు ఎస్సై బి మహేంద్ర పట్ల ప్రత్యేకంగా హర్షం వ్యక్తం చేస్తున్నారు, రాత్రి సమయంలో పోలీస్ బీట్లను ఏర్పాటు చేసి ప్రతి వార్డువారిగా మినిట్ బుక్ ఏర్పాటుచేసి బిట్ కానిస్టేబుళ్లను నియమించి పోలీస్ సైరన్ హార ను తో పట్టణంలో విస్తృతముగా పగలు రాత్రి లేకుండా తన సిబ్బందిని వెంటబెట్టుకొని ప్రజలకు రక్షణగా భరోసా కల్పించడం పట్ల ప్రత్యేకంగా ఎస్సై బి మహేంద్ర పట్ల మరియు పోలీస్ సిబ్బంది కి అన్ని వర్గాల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు ప్రతి వాహనం దారుడు పోలీస్ రూల్స్ లను కచ్చితంగా పాటించాలని ఆయన హెచ్చరించారు

# "రాజీవ్ యువ వికాసం"

## నిరుద్యోగయువతకు వరంగా మారనుందా

## ఈ స్కీముకి సిబిల్ స్కోర్ శాపంగా మారనుందా....



**నివాస్ న్యూస్ ప్రతినిధి** తెలంగాణ సర్కార్ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి యువకులకు ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అర్హులకు అందేనా, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలతోపాటు నిరుద్యోగ చదువుకున్న యువతకు ఆర్థిక అభివృద్ధి కోసం స్వతహాగా వ్యాపార సముదాయాలు నిర్వహించడం కోసం వివిధ కార్పొరేషన్ల ద్వారా అందించే రాజీవ్ యువ వికాస పథకం అర్హులకు అందితే సక్రమంగా ఉంటుందని స్వార్థపూరిత రాజకీయాలతో అర్హులను పక్కనపెట్టి అభివృద్ధి చెందిన వారికి ఈ పథకం వర్తింపజేస్తే దాని వలన ప్రయోజనం ఉండదని, డిగ్రీ పట్టాలు చేత పట్టుకొని 30 ,40 సంవత్సరములు దాటిన ఎటువంటి ఉద్యోగం లేకుండా కూలీ పనులు చేసుకుంటూ చాలీచాలని జీతభత్యాలతో కుటుంబాలను వెల్లదీస్తున్న నిరుద్యోగులకు ఈ పథకం అందిస్తే ప్రయోజనం ఉంటుందని నిరుద్యోగ సానుభూతిపరులు అభిప్రాయపడుతున్నారు ఇప్పటికే రాజీవ్ యువ వికాసం యూనిట్లకు ఆన్లైన్ దరఖాస్తులు చేసుకున్న యువతకు ఈ పథకం వచ్చేదాకా నమ్మకం లేదని, ఈ రుణానికి క్రెడిట్ స్కోరు సిబిల్ ప్రధాన అర్హతగా మారడంతో ఇప్పటికే అసహనం వ్యక్తం చేస్తున్నారు.

రేషన్ కార్డులు లేక కొందరు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం ఇన్కమ్ సర్టిఫికెట్ ద్వారా ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవాలని సూచించినా తద్వారా ఈ పథకానికి మేము అర్హులమేనా దీనికి తోడు ఈ పథకానికి అర్హతగా సిబిల్ స్కోర్ ప్రధాన కీలకంగా మారడంతో నిరుద్యోగ యువతకు సందేహం వెంటాడుతుంది తెలంగాణ రాష్ట్ర సర్కార్ అర్హత ఉన్న నిరుపేదల పట్ల శ్రద్ధతో చదువుకున్న పేద నిరుద్యోగులకు ఈ పథకం వరంగా మారాలనిభద్రాద్రి వాసులు అభిప్రాయపడుతున్నారు

# ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలి

రాయచోటి **నివాస్ న్యూస్ ప్రతినిధి**:మండలాల్లో ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలని కలెక్టర్ శ్రీధర్ చామకూరి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. శనివారం రాయచోటి కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో సబ్ కలెక్టర్లు, ఆర్‌డిఒ, తహశీల్దార్లతో రెవెన్యూ అంశాలపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఆక్రమిత భూములు గుర్తింపు, జీవో ఎంఎస్ నెంబర్ 30 మార్గదర్శకాల మేరకు అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల ఆక్రమణ రెగ్యులరైజేషన్, రీ సర్వే, అందరికీ గృహనిర్మాణం దరఖాస్తుల స్వీకరణ, కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు భూముల గుర్తింపు తదితర అంశాలలో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలకు భూములు అవసరం అవుతాయని, మండలంలో ప్రభుత్వ భూములను గుర్తించి వాటికి తగిన రక్షణ కల్పించాలన్నారు. ఈ అంశంలో మండలాల వారీగా సమీక్షించి తగు సూచనలు జారీ చేశారు. ల్యాండ్ రెగ్యులరైజేషన్ పథకం 2025లో భాగంగా ప్రభుత్వం నూతనంగా జారీ చేసిన మార్గదర్శకాల మేరకు 2019 అక్టోబరు 15కు ముందు ప్రభుత్వ భూములను అనధికారికంగా ఆక్రమించుకుని ఏర్పరచుకున్న నివాస గృహాలలో అభ్యంతరకరం లేని వాటి క్రమబద్ధీకరణ అంశంలో గుర్తించిన యూనిట్లు, తీసుకున్న చర్యలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. హౌసింగ్ రీ వెరిఫికేషన్ పెండింగ్ కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు.

# ఎమ్మెల్యే సత్యానందరావుకు మడికి నేతల అభినందన

ఆలమూరు **నివాస్ న్యూస్ ప్రతినిధి** మండలంలోని మడికి గ్రామ టిడిపి అధ్యక్షుడు దొండపాటి సుబ్బరాజు ఆధ్వర్యంలో స్థానిక పార్టీ శ్రేణులతో సోమవారం కొత్తపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి కలసి వెళ్లి బండారు సత్యానందరావుకు ప్రత్యేక కృతజ్ఞత అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సుబ్బరాజు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామంలో కొన్ని ప్రధాన రోడ్లు అధ్వాన్నంగా మారాయని వాటి అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావును కోరడం జరిగిందన్నారు. ఈ మేరకు నాయకుల అభ్యర్థనపై స్పందించిన ఎమ్మెల్యే బండారు ఇటీవల మడికి గ్రామంలో పర్యటించి రోడ్ల దుస్థితిని పరిశీలించారన్నారు. మడికి కృష్ణ మందిర్ రావి చెట్టు వద్ద నుండి చిలకలపాడు మీదుగా గాంధీనగరం వరకు రోడ్లు అభివృద్ధికి సుమారు రూ. 1.14 కోట్లు నాబార్డు నిధులు మంజూరు చేయించారన్నారు. గడిచిన ఐదేళ్లుగా గ్రామంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని, పత్రికల్లో పలు కథనాలు వెలువడిన గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు.

# కవ్వించి రెచ్చగొడుతున్న ఖిలాడీ గాళ్



మాస్ మహారాజా రవితేజ సరసన ఖిలాడీ చిత్రంలో నటించింది మీనాక్షి చౌదరి. తనదైన అందం నటనతో యువతరాన్ని మురిపించిన ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లోను అంతే స్పీడ్ గా ఉంది. నిరంతరం ఈ అందాల భామ వరుస ఫోటోషూట్లను షేర్ చేస్తోంది. తాజాగా మరో హాట్ ఫోటోషూట్ మీనాక్షి సోషల్ మీడియాల్లో ప్రత్యక్షమైంది. మీనాక్షి ఈ ఫోటోగ్రాఫ్స్ లో టూ హాట్ గా కనిపిస్తోందంటూ బోయ్స్ కామెంట్లు చేస్తున్నారు. ఆమె అందానికి చలి జ్వరం ఖాయం! అంటూ ఫిదా అయిపోతున్నారు. మీనాక్షి తదుపరి హిట్ లో నటిస్తోంది. అలాగే కొలై అనే సినిమాలోను కథానాయికగా కనిపించనుంది. ఈ రెండు సినిమాల్లోను గ్లామర్ ఆవిష్కరణతో పాటు నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లో నటిస్తోందని సమాచారం. ప్రస్తుతం టాలీవుడ్ లో వరుస చిత్రాలకు సంతకాలు చేస్తోంది. ఇరుగు పొరుగు భాషల్లోను లక్ చెక్ చేసుకుంటోంది. ఇక స్కిన్ షోకి ఏమాత్రం అభ్యంతరం చెప్పని మీనాక్షి ఫోటోషూట్లలోను అస్సలు తగ్గడం లేదు. పెద్ద తెరపై పెదవి ముద్దులకు అభ్యంతరం చెప్పనని స్టేట్ మెంట్ ఇచ్చిన ఈ భామకు అవకాశాలిచ్చేందుకు మన దర్శకహీరోలకు ఆసక్తి పెరిగింది. డార్లింగ్ ప్రభాస్ సరసన సలార్ లో నటించే అవకాశం ఉందని కథనాలొచ్చినా ఎందుకనో ఆ ఛాన్స్ మిస్సయ్యింది. కానీ భవిష్యత్ లో అగ్ర నాయికగా ఎదిగేందుకు అవసరమైన అన్ని క్వాలిటీస్ ఈ అమ్మడిలో దండీగా ఉన్నాయని ట్రేడ్ విశ్లేషిస్తోంది. మోడల్ కం నటి మీనాక్షి అందాల పోటీ టైటిల్ హోల్డర్. ఫెమినా మిస్ ఇండియా 2018 పోటీలో హర్యానా రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించింది. అక్కడ ఆమె మిస్ గ్రాండ్ ఇండియాగా కిరీటాన్ని పొందింది. చౌదరి మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ 2018లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించింది. 1వ రన్నరప్ గా కిరీటాన్ని పొందింది. 2021లో తెలుగు చిత్రం ఇచ్చట వాహనములు నిలుపరాదు తో తెరంగేట్రం చేసింది. మొదటి సినిమాతోనే ఆకట్టుకున్న ఈ బ్యూటీకి అవకాశాల పరంగా కొదవేమీ లేదు. అయితే సెలక్టివ్ గా కెరీర్ ని ముందుకు నడిపిస్తోంది.

# చిరు-ఓదెల ప్రాజెక్ట్.. నాని కామెంట్స్ విన్నారా?



దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. దసరా ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నేచురల్ స్టార్ నిర్మాతగా ఓ సినిమా రూపొందనున్న విషయం తెలిసిందే. ఇంకా సెట్స్ పైకి వెళ్లని ఆ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. అనౌన్స్మెంట్ తోనే చిరు- ఓదెల- నాని ప్రాజెక్ట్ పై ఫ్యాన్స్, ఆడియన్స్ వేరే లెవెల్ లో అంతా హోప్స్ పెట్టుకున్నారనే చెప్పాలి. అయితే ఆ సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందోనని అంతా వెయిట్ చేస్తున్నారు. సినిమా ఎలా ఉండనుందోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మూవీ అప్డేట్స్ రావడం లేటు.. సోషల్ మీడియాలో అంతా వైరల్ చేస్తున్నారు. తాజాగా నాని.. తన అప్ కమింగ్ మూవీ హిట్-3 ప్రమోషన్స్ లో ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకున్నారు. విజయ్ దేవరకొండ ప్యారడైజ్ మూవీ తర్వాత చిరంజీవి ప్రాజెక్ట పనులు స్టార్ట్ అవుతాయని నాని తెలిపారు. ప్యారడైజ్ మూవీ షూటింగ్ మరికొద్ది రోజుల్లో మొదలవుతుందని చెప్పారు. మెగాస్టార్ సినిమాను 2027లో విడుదల చేస్తామని వెల్లడించారు. సినిమాకు సంబంధించిన అన్ని అప్డేట్స్ మరికొద్ది రోజుల్లో ఇస్తామని నేచురల్ స్టార్ పేర్కొన్నారు. సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యాక.. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు, టైటిల్ వంటి మరిన్ని అప్డేట్స్ ను తప్పకుండా ఇస్తామని అన్నారు. అదే సమయంలో తాను చిన్నప్పటి నుంచి సత్యం థియేటర్ వద్ద చిరంజీవి సినిమా పోస్టర్స్ పెరిగానని చెప్పారు. ఆయనంటే తనకు మాటల్లో చెప్పలేని అభిమానముందని వెల్లడించారు. అదే సమయంలో ఇప్పుడు మెగాస్టార్ సినిమాకు నిర్మాతకు వ్యవహరిస్తుంటే.. ఒక బయోపిక్ తీస్తున్న ఫీలింగ్ కలుగుతుందని నాని అన్నారు. ఎప్పుడూ ఆ మూవీ కోసమే ఆలోచిస్తున్నానంటూ చెప్పారు. ఫ్యాన్ బాయ్ మూమెంట్ కోసం ఈగర్లీ వెయిటింగ్ అని తెలిపారు. దీంతో నాని కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. అయితే చిరంజీవి-శ్రీకాంత్ మూవీ స్టార్ట్ కావడానికి ఇంకా చాలా సమయం పడుతుంది. వచ్చే ఏడాది షూటింగ్ మొదలు కావచ్చు. కానీ నాని మాత్రం ఆ ప్రాజెక్ట్ పై ఫుల్ ఫోకస్ పెట్టినట్లు క్లియర్ గా తెలుస్తోంది. ఎంతైనా ఫ్యాన్ కదా అందుకేనేమో. మరి ఆ సినిమా ఎప్పుడు మొదలవుతుందో.. ఎప్పుడు వస్తుందో.. ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# అనుపమని పట్టించుకోరేంటి..? అదేంటి ఎందుకలా అంటే..



కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది అందాల అనుపమని టాలీవుడ్ లో పట్టించుకునే వారు కరువయ్యారు. అదేంటి ఎందుకలా అంటే.. కెరీర్ మొదట్లోనే కుర్రాళ్ల హృదయాలను దోచేసిన ఈ ముద్దుగుమ్మ బొద్దుగా ఉంటే ఛాన్స్ లు రావట్లేదని సన్నగా మారింది. అనుపమలోని ఈ మేకోవర్స్ కొంతమంది ఫ్యాన్స్ కి నచ్చినా కొంతమందికి మాత్రం రుచించలేదు. అయినా సరే ఒకసారి ఇష్టపడ్డాక తప్పదు కదా అనుకుంటూ ఆమెని అభిమానిస్తూ వచ్చారు. అదేంటో అందం అభినయం రెండు ఉన్నా కూడా అంపమకి లక్ కలిసి రాలేదు. తెలుగులో సినిమాలు చేసినా కూడా స్టార్ స్టేటస్ అందుకోలేదు. కెరీర్ లో సినిమాలు పడుతున్నా కొద్దీ స్టార్ హీరోలతో నటించే ఛాన్స్ అందుకోవాలి. కానీ అమ్మడి గ్రాఫ్ పడిపోతూ యువ హీరోలతో నటించే పరిస్థితి వచ్చింది. అఫ్కోర్స్ ఆ సినిమాలు కూడా పాపులారిటీ తెచ్చే ఛాన్స్ ఉంటుంది. కానీ అనుపమ మాత్రం ఆశించిన స్థాయిలో క్రేజ్ తెచ్చుకోలేదు. లాస్ట్ ఇయర్ తెలుగులో ఈగల్, టిల్లు స్క్వేర్ సినిమాలు చేసింది అమ్మడు. టిల్లు స్క్వేర్ సూపర్ హిట్ పడినా కూడా అమ్మడికి తర్వాత పెద్దగా ఛాన్స్ లు రాలేదు. ప్రస్తుతం అమ్మడు పరదా సినిమా చేస్తుంది. ఆ సినిమా టీజర్ తో ఆడియన్స్ లో ఆసక్తి కలిగేలా చేశారు. ఇక మరోపక్క కోలీవుడ్ స్టార్ చియాన్ విక్రమ్ తనయుడు ధృవ్ తో బిసన్ అనే సినిమా చేస్తుంది అమ్మడు. లాక్ డౌన్ అనే సినిమా కూడా చేస్తుంది అనుపమ. మలయాళంలో కూడా పెట్ డిటెక్టివ్ సినిమా చేస్తుంది అనుపమ. దానితో పాటు జె.ఎస్.కె ట్రూత్ షల్ ఆల్వేస్ అనే సినిమా చేస్తుంది. తమిళ, మళయాళ భాషల్లో పర్వాలేదు కానీ తెలుగులో మాత్రం అనుపమని పట్టించుకోవట్లేదు. రీసెంట్ గా డ్రాగన్ సినిమాతో తమిళంతో పాటు తెలుగులో కూడా సక్సెస్ అందుకుంది అనుపమ పరమేశ్వరన్. ఐతే టాలీవుడ్ లో అమ్మడికి ఛాన్స్ లు రాకపోవడానికి కారణం ఏంటన్నది తెలియట్లేదు. ఏది ఏమైనా అనుపమ విషయంలో తెలుగు మేకర్స్ ఏం ఆలోచిస్తున్నారు

## నివాస్ న్యూస్ సినిమా

# దిశ స్టైలిష్ లుక్ ఎలివేషన్ సో హాట్!



దిశా పటానీ టెంప్టింగ్ ఫోజుల గురించి చెప్పాల్సిన పనిలేదు. యువతలో నిత్యం అమ్మడి హాట్ ఫోజులు హాట్ టాపిక్. డిజైనర్ సహా అల్ట్రా మోడ్రన్ బ్యూటీగానూ అమ్మడు అగ్గి రాజేస్తుంది. ఇటీవలే మిర్రర్ సెల్ఫీలో బ్యూటీ ఓ రేంజ్ లో సెగలు పుట్టించింది. తాజాగా అమ్మడి న్యూ లుక్ ఒకటి నెట్టంట కుర్రాళ్లలో గుబులు రేపుతుంది. స్టైలిష్ బ్రాండెడ్ జీన్స్ పై బ్లాక్ కలర్ స్కిన్ టైట్ వేర్ లో అగ్గిరాస్తుంది. చినుగుల జీన్స్ చుట్టూ గోల్డ్ కలర్ చైన్ న్యూవేర్ ని మరింత ఫోకస్డ్ గా ఎలివేట్ చేస్తోంది. అమ్మడి స్కిన్ టోన్ ని టాప్ మరింత ఆకర్షణీయంగా మలిచింది. అమ్మడి క్లీవేజ్ అందాలు.. ఆ నడుం ఒంపు సొంపులు కుర్రాళ్లకి కునుకు లేకుండా చేస్తున్నాయి. రెండు చేతులు పైకెత్తి..ఆ నడుముని కాస్త 45 డిగ్రీలు బెండు చేసిన ఫోజు వావ్ అనిపించలే. ప్రస్తుతం ఈ ఫోటో అంతర్జాలంలో వైరల్ గా మారింది. దిశ అభిమానులు ఆ అందాన్నితనవి తీరా చూసి ఆస్వాదిస్తున్నారు. ఇక కామెంట్ల వర్షానికైతే కొదవలేదు. ఎవరి స్టైల్లో వారు చెలరేగుతున్నారు. ఇక అమ్మడి కెరీర్ విషయానికి వస్తే 'లోఫర్' తర్వాత బాలీవుడ్ లో బిజీ అయిన సంగతి తెలిసిందే. హిందీలో బ్యాక్ టూ బ్యాక్ సక్సెస్ లు అందుకుని దూసుకుపోతుంది.